


తెలుగు దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 25, ఫిబ్రవరి 2024





# డీపీఆర్ఓ శ్రీనివాస్ కు పాత్రికేయుల ఆత్మీయ సన్మానం

2 లో..





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారిగా జిల్లాలో సుధీర్ఘ కాలం సేవలందించి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్తున్న డీపీఆర్ఓ శీలం శ్రీనివాస్ రావును కొత్తగూడెం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు డిఆర్ డిఏ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. భద్రాద్రి జిల్లా ఏర్పడిన సంవత్సరం తర్వాత డీపీఆర్ఓగా భాద్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు భద్రాద్రి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా అందరితో కలివిడిగా ఉంటూ ఓ అధికారిగా కాక పాత్రికేయ కుటుంబ సభ్యుడిగా ఉంటూ అందరితో శ్రీనన్న అని పిలిపించుకుంటూ వివాదరహితుడిగా బాధ్యతలు నిర్వహించారని సన్మాన సభలో వక్తలు తెలిపారు.



## వరంగల్- ఖమ్మం-నల్గొండ ఓటర్ జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

## విలేఖరి పై దాడి ని ఖండించిన పాత్రికేయులు..



2 లో..

## ఉత్సవ కమిటీ నియామకం..

-ఉత్సవ కమిటీకి సహకరించాలి- ఎమ్మెల్యే జారే..



2 లో..

## ముగిసిన బోజ్జాయిగూడెం సమ్మక్క- సారలమ్మ జాతర

- లక్షకు పైనే ముక్కులు చెల్లించుకున్న భక్తులు
- సుమారు 5 టన్నుల బంగారం ( బెల్లం) సేల్



2 లో..

# డి పి ఆర్ ఓ శ్రీనివాస్ కు పాత్రికేయుల ఆత్మీయ సన్మానం



















జిల్లాలో అనేక మంది కలెక్టర్లు మారినప్పటికీ సమన్వయంతో పని చేస్తూ పౌరసంబంధాల శాఖలో ఉన్నత సేవలందించారని, విధినిర్వహణలో జిల్లాలోని వివిధ కార్యక్రమాలపై సత్వర సమాచారం అందిస్తూ అధికారులు, ప్రజలు, జర్నలిస్టుల మన్ననలు పొందారని ఆయన జిల్లాను వీడటం బాధాకరమైనప్పటికీ విధి నిర్వహణలో బదిలీలు ఒక భాగమైనప్పటికి ఆయన ఎక్కడ ఉన్న భద్రాద్రి జిల్లా జర్నలిస్ట్ ల గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన ఎక్కడ పని చేసినా జర్నలిస్ట్ లకు మరిన్ని ఉన్నత సేవలు అందించాలన్నారు, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**-జర్నలిస్ట్ అభిమానం పరువలేనిది -డిపిఆర్ ఓ శ్రీనివాసరావు.**

ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జర్నలిస్టులు చూపించిన అభిమానానికి అనందాన్ని వ్యక్తం చేశారు డిపిఆర్ ఓ శ్రీనివాసరావు. ఓ నిరుపేద కుటుంబ లో జన్మించినా, తన తల్లికి విద్య పై ఉన్న మక్కువే తనని ఇంతటి వాడిని చేసిందన్నారు. రూ 7 లకు కూలీ పనికి వెళ్లిన తాను నేడు లక్ష పై చిలుకు జీతం తీసుకుంటున్నానని, ఈ స్థాయి గౌరవం కల్పించిన పౌరసంబంధాల శాఖ కు ఋణపడిఉంటానన్నారు. తన ఎదుగుదలకు అడుగడునా అందరి సహకారం మారువలేనిదన్నారు. ఎంతోమంది డిపిఆర్ ఓ లు వొస్తుంటారని తనకు తెల్సి ఇప్పటి వరకు ఎవరికి ఎంతటి ఆత్మీయ సన్మానం పొంది ఉండరని, తనకు ఇంతటి గౌరవ మర్యాదలను అందజేసిన భద్రాద్రి జిల్లా జర్నలిస్టులకు, కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిఆర్ఓ అజ్గర్ హుస్సేన్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీయూడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు కల్లోజు శ్రీనివాస్, కార్యదర్శి షఫీ, జాతీయ కౌన్సిల్ మెంబర్ చంద్ర నర్సింహారావు, టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్షులు ఇమంది ఉదయ్, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, కొండలరావు, దుద్దుకూరి రామారావు, నగాచారి, కాగితపు వెంకటేశ్వర్లు, మోటమర్రి రామకృష్ణ, రమేష్, ఈశ్వర్, డివి, కుమార్, నర్సింహారావు, అబ్రహం,జైనుల్లా, భద్రం, వీరు, సీమకుర్తి రామకృష్ణ, డి నరేష్, డేవిడ్ జాన్సన్ బాబు, క్రాంతి, రాము, రాందాస్, తాండ్ర రాజ్ కుమార్, గొర్ల సురేష్ పాల్వంచ, ఇతర మండలాల ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – నేడు 10.50 ఎండబ్ల్యు సోలార్ పవర్ ప్లాంట్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేతుల మీదుగా ఆదివారం ప్రారంభోత్సవం జరగనున్నది.గతంలో కొత్తగూడెం ఏరియాలో 37 ఎం వి సోలార్ పవర్ ప్లాంట్ ను నిర్మించడం జరిగింది. ఈ సోలార్ పవర్ ప్లాంట్ నుండి ఈ సంవత్సరం జనవరి వరకు 125.66 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగింది.

## వరంగల్- ఖమ్మం-నల్గొండ ఓటర్ జాబితాను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వరంగల్- ఖమ్మం-నల్లగొండ శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల ఎన్నికలకు ముసాయిదా ఓటర్ జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 36926 ఓటు హక్కు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. అందులో పురుషులు 20900, స్త్రీలు 16026 గా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో 29 ప్రదేశాలలో 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఓటర్లు ముసాయిదా ఓటర్ జాబితాను పరిశీలన చేసుకొని అభ్యంతరాలు తెలియజేయటానికి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించి వచ్చిన అభ్యంతరాలు పరిష్కారం తదుపరి తుది ఓటర్ జాబితాను 4.4.2024 న ప్రకటిస్తామని ఆమె తెలిపారు.

## 73 ఒప్పంద, పొరుగు సేవల పోస్టులకు నోటిఫికేషన్

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వి.ఎల్. శిరీష

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా లో ఖాళీ గా వున్న 73 వివిధ రకాల ఒప్పంద, పొరుగు సేవల ప్రాతిపదిక పోస్టులకు గాను ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వి.ఎల్. శిరీష నోటిఫికేషన్ విడుదల చేసారు. ధరఖాస్తులు ఈనెల 26వ తేదీ నుండి 28 వరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో స్వీకరించబడతాయని పేర్కొన్నారు.ఈ పోస్ట్ లకు సంబంధించిన అర్హతలు, అప్లికేషన్ల కొరకు, సరికొత్త సమాచారం కొరకు జిల్లా వెబ్సైట్ లో , జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, సమీకృత జిల్లా అధికారుల సముదాయం, నవ భారత్ లో నోటీసుబోర్డు లో ఈనెల 25 నుండి ఉంచటం జరుగుతుందని ఆమె తెలిపారు.

## విలేఖరి పై దాడి ని ఖండించిన పాత్రికేయులు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) తెలంగాణం పత్రికా ప్రతినిధి పై శుక్రవారం కొంతమంది ఆ కతాయిలు చేసిన దాడిని శనివారం మండల ప్రెస్ క్లబ్‌లు తీవ్రంగా ఖండించాయి. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న ప్రజా ప్రెస్ క్లబ్ వద్ద నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు మోటర్ సైకిళ్ల పై ర్యాలీ నిర్వహించి నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. పాత్రికేయుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి, స్థానిక పోలీస్ వారికి మెమోరాండం సమర్పించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ చైర్మన్ షేక్ దస్తగీర్, యం ఏ వసీం, బజ్జూరి శ్రీనివాసరావు, గుళ్ళా రాంబాబు, ముత్యాలరావు, సున్నం శ్రీనివాసరావు, డేవిడ్, నడ్డి సాయి కుమార్, అంజి, బజ్జూరి లక్ష్మణ్, నాగరాజు, చిన్న శెట్టి శ్రీను, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ నియామకం..

**-ఉత్సవ కమిటీకి సహకరించాలి- ఎమ్మెల్యే జారే..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయాలకు మార్చి నెలలో జరిగే మహాశివరాత్రి జాతర, శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సుధీర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తూ ఉంటారు. ఇచ్చేసే భక్తులకు కనీస వసతి కలపనలో నిర్లక్ష్యం ఉండకూడదని ఉత్సవ కమిటీని ఏర్పాటుకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన శనివారం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో 21 మందితో కూడిన ఉత్సవ కమిటీ ని నియమిస్తున్నట్లు తీర్మానం చేసి ప్రకటించారు. ఆ తీర్మానాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖకు పంపిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జాతర ఏర్పాట్ల గురించి ఉత్సవ కమిటీ, మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే సమక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులు జాతర ఏర్పాట్లు గురించి వివరించారు. వారికి పలు సలహాలు సూచనలు చేశారు. ఉత్సవ కమిటీ నిర్వహించే విధి విధానాల గురించి వివరించారు. అనంతరం ఉత్సవ కమిటీకి అధికారులు సహకరించి జాతరను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ, తహశీల్దార్ డీ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ షాహిన, ఎంపీఓ సబ్నా, పీహెచ్సీ వైద్యాధికారి ప్రియాంక, ఆర్ అండ్ బి ఏఈ లాఖ్యా నాయక్, విద్యుత్ శాఖ ఎఈ సాయి తరుణ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, పలు శాఖల సిబ్బంది , గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ బాలాజీ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు.స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ సిబ్బంది అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## ఈనెల 26వ తేదీన బిజెపి ప్రజాసంకల్పయాత్ర ను జయప్రదం చేయండి

**-నియోజకవర్గ బాధ్యులు గాదె రాంబాబు..**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టి ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీరామ మందిరం నిర్మాణం చేసి భారతదేశ ప్రజలతో జయహో అనిపించుకొని ఈనెల 26వ తేదీన మండల కేంద్రంలో జరిగే ప్రజాసంకల్పయాత్ర ను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గ బాధ్యులు గాదె రాంబాబు పిలుపునిచ్చారు. శనివారం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపుళ్ల శ్రీనివాసరావు నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బాధ్యులు గాదె రాంబాబు మాట్లాడుతూ భిర్ ఏక్ బార్ నరేంద్ర మోడీ అనే నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ, ఈ దిశలోనే రామ మందిరాన్ని నిర్మాణం చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ముద్ర వేసుకున్న నరేంద్ర మోడీని మరో మారు ప్రధాని మంత్రిగా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.



నియోజకవర్గస్థాయిలో అన్ని మండలాల నుండి గ్రామాల నుండి ప్రజాసంకల్పయాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఈ సంకల్ప యాత్రకు, బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పాల్గొననున్నారని ఆయనతోపాటు రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి, నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ దిశలోనే పాల్వంచ నుండి ములకలపల్లి మీదుగా దమ్మపేటకు చేరుకునే యాత్ర మండల కేంద్రంలోని నెమలిపేట వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందన్నారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వరకు భారీ రోడ్ షో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మడివి రవి, నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపుళ్ల శ్రీనివాసరావు, నియోజకవర్గ నాయకులు ముసలయ్య, మండల నాయకులు వెంకట్, లు పాల్గొన్నారు.

## ముగిసిన బోజ్జాయిగూడెం సమ్మక్క- సారలమ్మ జాతర

**-లక్షకు పైనే ముక్కులు చెల్లించుకున్న భక్తులు**
**- సుమారు 5 టన్నుల బంగారం ( బెల్లం) సేల్**






ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు మండలం బొజ్జయిగూడెం సమ్మక్క- సారలమ్మ జాతర నేటితో ముగిసింది. గత వారం రోజులుగా లక్షకు పైగా భక్తులు అమ్మవార్ల గద్దెల దగ్గర తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఇల్లందు, టేకులపల్లి, గార్ల, బయ్యారం, కామేపల్లి, కారేపల్లి, గుండాల మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వనదేవతల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం సమ్మక్క - సారక్క జాతరకు ఇల్లందు బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో సుమారు లక్షకు పైగా భక్తులు వెళ్లినట్లు సమాచారం. పట్టణంలోని హెూల్సేల్ బంగారం (బెల్లం) దుకాణాల వద్ద భక్తులు తమ నిలువెత్తు బంగారాన్ని జోకించుకొని, ప్రత్యేక పూజలు జరిపి మేడారానికి తమ వెంటతీసుకువెళ్లారు. అదేవిధంగా బొజ్జయిగూడెం సమ్మక్క- సారలమ్మ గద్దెల వద్దకు వెళ్లిన భక్తులు తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని, పిల్లలకు వివాహం కావాలని, సంతానం కలగాలని, ఉద్యోగాలు రావాలని యువకులు, ఆయురారోగ్యాలతో జీవించాలని మరికొందరు ఆ వనదేవతలను వేడుకొంటూ మొక్కులను చెల్లించుకున్నారు. గత 40 ఏళ్లకు పైగా ఇక్కడ వెలిసిన సమ్మక్క- సారక్క గద్దెల వద్దకు ప్రతి ఏటా భక్తుల తాకిడి గణనీయంగా పెరిగిపోతున్నది. ఆలయ నిర్వహకులు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది నాటికల్లా ప్రభుత్వం కల్పించుకొని మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని భక్తులు కోరుతున్నారు. కాగా మేడారం జాతరకు ఇల్లందు



నియోజకవర్గం నుండి భారీగా భక్తులు వెళ్లడంతో ప్రధాన రోడ్లు, వ్యాపార సంస్థలు వెలవెల పోయాయి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రెండు రోజులు సెలవులు ప్రకటించడంతో కుటుంబాలతో సహా మేడారం బయలుదేరి వెళ్లారు. ఇలా జాతరకు వెళ్లిన భక్తులు తమ ఇండ్లకు తాళాలు వేయగా పోలీసులు ఎలాంటి దొంగతనాలు జరగకుండా తగు ఏర్పాట్లు చేశారు.

## కోడి శ్రీరాములు సంతాప బహిరంగ సభను జయప్రదం చేయండి

**– పొడుగు నరసింహారావు**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ప్రమాదంలో మరణించిన సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు కోడి శ్రీరాములు సంతాప సభలు, ప్రదర్శనలు శని వారం ఇల్లందు మండల పరిధిలోని ఎల్లాపురం, పోచారం, బద్రుతండ గ్రామాల్లో కార్యక్రమంలో నిర్వహించారు. సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, ఐఎఫ్టియు జిల్లా




ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 29న మాణిక్యారంలో జరుగు కోడి శ్రీరాములు స్మారక స్థూపావిష్కరణ, సంతాప బహిరంగ సభకు కదిలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పోలారం సర్పంచ్ వాంకుడోత్ సరోజన, మాణిక్యారం సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ,న్యూ డెమోక్రసీ మండల నాయకులు వాంకుడోత్ మోతిలాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో పోచారం సర్పంచ్ వాంకుడోత్ శ్రీను, న్యూడెమోక్రసీ నాయకులు వాంకుడోత్ హర్జ, తుడుం శ్రీను, వీరబోయిన రాజాలు, వాంకుడోత్ బావు సింగ్,భానోత్ రాజన్, గోధుల వెంకన్న, జర్పుల బాలు,పూనెం చిన్న బాబయ్య, వాంకుడోత్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ పోరాటం వల్లే కోర్టు మంజూరు సాధ్యం అయ్యింది

**-సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ..**



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** సిపిఐ పార్టీ పోరాటాల వలనే మండల కేంద్రంలో మెస్టేట్ కోర్టు మంజూరు సాధ్యమైందని సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు శనివారం అన్నారు. మేస్టేట్ కోర్టు మంజూరు చేయాలని గత ఏడాది ఏడో నెలలో తహసిల్దార్ కార్యాలయన్ని ముట్టడించి ఎదుట ధర్నా నిర్వహిచామన్నారు. నేడు కోర్టు మంజూరు చేయడానికి మేమే కృషి చేశామంటూ ప్రగల్బాలు పలుకుతున్న నాయకులు ఎవరు కోర్టు ఏర్పాటుకు పోరాటాలు చేయలేదని గుర్తు చేశారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలోనే నియోజకవర్గ కేంద్రం అశ్వారావుపేటలో ఆర్డీవో కార్యాలయం, దమ్మపేట మండల కేంద్రంలో మెస్టేట్ కోర్టు ఏర్పాటుకు ఎన్నో విధాలుగా కృషి చేసిన పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు ఆ పోరాటాల ఫలితమే నేడు మండల కేంద్రంలో కోర్టు ఏర్పాటుకు సాధ్యమైందని ఆయన అన్నారు ఈ క్రమంలోనే పట్టణంలో త్వరలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు కూడా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణతో చర్చించి కళాశాల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగేళ్లపూడి శివకృష్ణ, సహాయ కార్యదర్శి ధర్మా,బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ,బెజవాడ రాము,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభా స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా నాయకులు గాదె రాంబాబు



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్)- మండల కేంద్రంలోని నెమలి పేట గ్రామం వద్ద ఈనెల 26వ తేదీన జరిగే బిజెపి ప్రజాసంకల్పయాత్ర బహిరంగ సభ జరిగే సభా స్థలాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గాదె రాంబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభ నిర్వహించే తీరును అశ్వరావుపేట నియోజకవర్గ బిజెపి పార్టీ కన్వీనర్ గొట్టిపుళ్ల శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. త్వరగతిన సభ జరిగే స్థల పనులను పూర్తిచేయాలని, సభలో పాల్గొనే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆయన స్థానిక నాయకులకు తెలిపారు. సభా స్థలాన్ని పరిశీలించిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మడివి రవి, వెంకట్, ఉడతనేని విశ్వేశ్వరరావు, పాల్గొన్నారు.

## అద్భుతాల మేరీ మాత మందిర ద్వితీయ వార్షికోత్సవం





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండలపరిధిలోని సులానగర్ గ్రామంలో అద్భుతాల మేరీ మాత మందిర ద్వితీయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. సులానగర్ ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ తుంపాటి అగస్టీన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ద్వితీయ వార్షికోత్సవానికి 20 మంది మత గురువులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సులానగర్ ఆర్.సి.యం చర్చ్ సంఘం, చిన్నారుల కోలాట నృత్యాలు అలరించాయి. అనంతరం గురువులను శాలువలతో ఘనంగా సత్కరించారు. ఆర్.సి.యం చర్చి సంఘం వేడుకల్లో, కన్య స్త్రీలు, సంఘ పెద్దలు, ఉపదేశులు, యువత, కోయగూడెం, మాలపల్లి, సులానగర్, గ్రామం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల కృషి తో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి






**–వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం**

ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– లక్ష్యాన్ని నిర్దేశించికొని సరైన ప్లానింగ్ తో ఉన్నత చదువులను దాటి ఉన్నత పదవులతో విజయవంతమైన జీవితాన్ని పొందాలని కమలాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం అన్నారు. శనివారం ములకలపల్లి మండలం కమలాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా లయన్స్ క్లబ్ అఫ్ పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు లయన్ కేదారేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం పి హెచ్ డి చే వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయటం చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములకలపల్లి ఎంపీపీ మట్ల నాగమణి పాల్గొని పదో తరగతి విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమం లో మనోవికాస నిపుణులు డాక్టర్ జి వీరభద్రం, విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని మనోవికాశాన్ని ఏ విధంగా పెంపొందించుకోవాలో శిక్షణ ఇచ్చి వారి సందేశాన్ని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె వెంకటేశ్వర్లు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ రేపాక ప్రసాద్ రావు, క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులు లయన్ వాసం కాంతారావు, ఉపాధ్యాయులు బి.రాములు గరికే శ్రీనివాస్, డి రమేష్, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు బి నాగేశ్వరావు, బి బాలాజీ, ఏ నరసింహ, డిప్యూటీ వార్డెన్ సడియం వీరభద్రం, బి సూర్యనారాయణ, కుంజా రాములు, రాజేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దశ దిశ కర్మలకు హాజరైన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు గోపగాని రాజు గౌడ్ నానమ్మ గోపగాని రాజమ్మ దశదిన కర్మలకు శనివారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు హాజరై రాజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దమ్ములపాటి వెంకటేశ్వరరావు వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, ఇల్లందు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, పట్టణ నాయకులు ఈశ్వర్ గౌడ్, నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## విజయ సంకల్ప యాత్రను జయప్రదం చెయ్యండి

**–బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు**



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్) –జయ సంకల్ప యాత్రను జయప్రదం చేయలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచ లోని శ్రీనగర్ కాలనీలో బీజేపీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు విజయ సంకల్ప యాత్ర భద్రాచలం లో మొదలు అవుతుందని తెలిపారు. సారపాక ఇరవెండి నుండి అశ్వాపురం మీదుగా మణుగూరు చేరుతుందని అనంతరం భోజన విరామం తరువాత మరల లక్ష్మీ పురం బంజరలో రోడ్ షో తరువాత సాయంకాలం పాల్వంచ చేరుతుందన్నారు. ఈ విజయ సంకల్ప యాత్రను బీజేపీ నాయకులు కార్యకర్తలు బీజేపీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఆశీర్వదించాలని కోరారు. గత తొమ్మిది సంవత్సరాలలో నరేందర్ మోదీ భారత దేశాన్ని ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతంగా తీర్చిదిద్దారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలో అభివృద్ధి తో పాటు, సంక్షేమ పథకాలు అందించి పల్లెల నుండి పట్టణాల వరకు అభివృద్ధి చేసిన ఘనత మోదీ దేనని అన్నారు. అదేవిధంగా పేద దేశాలకు వైద్య సహాయం చేసిన ప్రభుత్వం మోదీ ప్రభుత్వమే అని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల తో పోటీ పడి జాతీయ రహదారులు నిర్మించిన సమర్ధవంతమైన ప్రభుత్వం మోదీ ప్రభుత్వం అని అన్నారు. రెండు సార్లు అధికారం ఇస్తే దేశాన్ని శరవేగంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిన మోదీ ని మరొక మారు గెలిపిస్తే భారత దేశం అభివృద్ధి చెందిన దేశం అవుతుందన్నారు. మోదీ బలపర్చాలంటే మన దగ్గెర జరిగే విజయ సంకల్ప యాత్రను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్,గంధం ప్రసాద్ గౌడ్,కటికల రంజిత్,ధరావత్ నరేష్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి






పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – విద్యార్థులు ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని చక్కటి ప్రణాళికతో చదివితే విజయం దాసోహం అవుతుందని డిగ్రీ కళాశాల ప్రధాన చార్యుడు చిన్నప్పయ్య అన్నారు. శనివారం పాల్వంచ సీఓఈ లో జరిగిన ఫేర్వెల్ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవితవ్యం తీర్చిదిద్దేది టీనేజ్ అని ఈ ఏజ్ లో విద్యార్థులు ఆలోచనలు తప్పు దోవ పడకుండా చదువు పైనే దృష్టి సారిస్తే భవిష్యత్తు అందంగా ఉంటుందన్నారు. ఆలోచనలు పెడదారి పడితే జీవితం అగమ్య గోచరంగా తయారవుతుందన్నారు. అధ్యాపకుల సైతం తన చిన్ననాటి అనుభవాలను పిల్లలకు వివరించి తాము ఏ విధంగా కష్టపడి చదివి జీవితంలో స్థిరపడ్డారో వివరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి, సినిమా గీతాలు నృత్యాలు ప్రదర్శించి సందడి చేశారు .ఈ కార్యక్రమంలో సిఓఈ ప్రధాన చార్యుడు డాక్టర్ కే వెంకటేశ్వర్లు, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఆర్ కృష్ణ, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ పుల్లారెడ్డి, బోధన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా తిరుకల్యాణ మహోత్సవం

**–పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాత పాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి తిరుకల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో గురువారం నుండి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవరోజు స్వామివారి కల్యాణంతోపాటు సుప్రభాతం, ఆరాధన, చతుస్థానార్చన, ఆవహిత దేవత హెూమములు, అన్నదానం, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. అదేవిధంగా పాల్వంచలో శనివారం జరిగిన అష్టలక్ష్మియాగ సహిత విశ్వశాంతి కల్యాణోత్సవం, పెద్దమ్మతల్లి దేవాలయంలో జరిగిన చండీహెూమం, పాత పాల్వంచలో జరిగిన వేంకటేశ్వరస్వామి కల్యాణంలో, చింతల చెరువు కట్ట మీద కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారిని ఎన్ రాజనీకుమారి, నిర్వాహకులు కొత్వాల సత్యనారాయణ, కిలారు సుజాత, పుప్పాల వెంకటేశ్వర్లు, మోరా లక్ష్మిరాజు, హరి సత్యనారాయణ, గంధమల్ల రాజయ్య, లోగాని రాంబాబు, వెలువేంటి సుబ్రహ్మణ్యం, ముత్యాల కోటేశ్వరరావు, పాశం నాసరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జీవధ్వజస్తంభ ప్రతిష్ట వార్షికోత్సవం..



**వైభవంగా తిరుపతమ్మ– గోపయ్య స్వామి కళ్యాణం..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)– మండల కేంద్రంలోని గ్రామదేవత శ్రీ శ్రీ అంకమ్మ తల్లి, తిరుపతమ్మ గోపయ్య స్వామి, మహాలక్ష్మి దేవాలయ జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవార్లకు మంగళ తోరణం, అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. వార్షికోత్సవ వేడుకలలో అశ్వరావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ అభివృద్ధి ప్రదాత– హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

## కార్యకర్తకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట టౌన్, మేజర్‌న్యూస్ మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నార్లపాటి శ్రీను శనివారం గుండెపోటుతో మరణించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేరాయిగూడెం వెళ్ళి నార్లపాటి శ్రీను భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిండా హరిబాబు, నాయకులు నార్లపాటి రాములు, నంద్య రమేష్, జూపల్లి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ సన్నిధిలో పొంగిలేటి ప్రసాద్ రెడ్డి దంపతులు పూజలు..

## - ఘనంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**





శ్రీవారి బ్రహ్మోత్సవాలను శనివారం పురస్కరించుకొని మండలంలోని జీళ్ల చెరువు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు దేవాలయ సన్నిధికి శనివారం హాజరై వారు పూజలు నిర్వహించుకున్నారు. చెరువు స్వర్ణ ఆధ్వర్యంలో 108 జంటల నడుమ ప్రసాద్ రెడ్డి దంపతులు అర్చకులచే పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ జూకూరి గోపాలరావు, బజ్జూరి వెంకటరెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రవి, ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, భారీ వీరభద్రం, అర్వపల్లి జనార్దన్ గౌడ్ ,లింగారెడ్డి, చాట్ల సత్యనారాయణ, మారోజు భీష్మాచారి, దేవస్థానం చైర్మన్ బుర్లే వీరబాబు, ఈవో నారాయణాచార్యులు , పాలకమండలి సభ్యులు మామిళ్ళపల్లి రామాచారి, బొడ్డు నరేందర్ ,అయితగాని రాములు, బెల్లం ఉపేందర్, బుర్లే వీరబాబు, గుద్దేటి ఉమా, చింతలపాటి ఆశ కుమారి పాల్గొన్నారు. అందులో భాగంగ నేలకొండపల్లి మండలంలోని కోరట్ల గూడెంలో వనదేవతలు సమ్మక్క, సారక్కల గద్దెల వద్ద పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి గుడిలో కాళీమాతకు కూడా మొక్కుకున్నారు.

# పలు గ్రామాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

### నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ప్రసాద్ రెడ్డి - శ్రీలక్ష్మి





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి మండలం లోని వివిధ గ్రామాలలో పర్యటించారు. వీరికి మండలం లో నాయకులు ఘన స్వాగతం పలికారు. పైనంపల్లి, గువ్వలగూడెం, నేలకొండపల్లి,బోదులబండ, కోరట్లగూడెం తదితర గ్రామాలలో పర్యటించారు. పలు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలువురును పరామర్శించారు. సత్యసాయి మందిరంలో జరిగిన వార్షికోత్సవం లో ప్రసాద రెడ్డి - శ్రీలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. కోరట్లగూడెం లో సమ్మక్క-సారక్క ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య,కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య,కోడాలి గోవిందరావు,వెన్నపూసల సీతారాములు,బచ్చలకూరి నాగరాజు,వంగవీటి నాగేశ్వరరావు,గరిడేపల్లి రామారావు,జెర్రిపోతుల సత్యనారాయణ,మేకల వెంకటేశ్వర్లు,లక్కం ఏడు కొండలు,కడియాల నరేష్, వివిధ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు లు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు పీపీ నాగేశ్వరరావు ను కలిసిన పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ పీపీ పల్లెం నాగేశ్వరరావు ను మోటాపురం కు చెందిన పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైద్రాబాద్ లోని తన నివాసంలో కలిసి హైకోర్టు పీపీ గా నియమితులైన సందర్భంగా కలిసి ఘనంగా సన్మానించారు. తన సొంత గ్రామమైన సూర్యాపేట జిల్లా,కోదాడ మండలం లోని తొగరాయి లో చేపట్టనున్న పలు సేవా కార్యక్రమాలకు హజరు కావాలని కోరినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట రియల్టర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రంగిశెట్టి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## బూత్ లెవల్ ఆఫీసర్ల సమక్షంలో ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా ప్రదర్శన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



శాసనమండలి ఓటర్ల జాబితా ను శనివారం ప్రతీ పోలింగ్ బూత్ కార్యాలయం వద్ద నోటీసు బోర్డులను అంటించారు. మండలం లోని 39 పోలింగ్ కేంద్రాలలో రెవిన్యూ సిబ్బంది. బూత్ లెవల్ ఆఫీసర్ల సమక్షంలో ఓటర్ల జాబితా ను అంటించారు. దీంతో ఓటర్ల తమ ఓటు ఉందో లేదో కేంద్రాలకు వెళ్లి చూసుకుంటున్నారు. మండల తహశీల్దార్ గౌరీ శంకర్ మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఓట్ల జాబితా ను అన్ని పంచాయతీలలో పోలింగ్ కేంద్రాల వద్ద బోర్డు పై అంటించాలని సూచించామని పేర్కొన్నారు. ఓటర్ల లిస్టులో పేర్లు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాబెరీ, గోల్డెన్ బెర్రీ సాగు పరిశీలించిన ఏ డి ఏ విజయచంద్ర

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండల పరిధిలోని కేశవపురం గ్రామంలో స్ట్రాబెరీ , గోల్డెన్ బెర్రీ సాగు చేస్తున్నటు వంటి మందపల్లి నాగరాజు అనే రైతు వ్యవసాయ క్షేత్రాన్ని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ చంద్ర , మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి వారు ఇరువురు సందర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, ఏడీఏ విజయ్ చంద్ర స్ట్రాబెరీ సాగులో పలు విషయాలను రైతుతో చర్చించారు. ఈ సందర్భంగా రైతు నాగరాజు మాట్లాడుతూ, అతను విత్తిన విత్తనాలను, లంబసింగి నుండి తీసుకురావడం జరిగిందని, స్ట్రాబెరీ సాగు మన వాతావరణంలో నూతన పంట కావడంతో , ఈ పంట దిగుబడి ఎలా వస్తుందో పరిశీలించడానికి , రైతు నాగరాజు షేడ్ నెట్ లో ఈ రెండు రకాల పంటలను సాగు చేస్తున్నానని వ్యవసాయ అధికారులకు ఆయన తెలిపారు. స్ట్రాబెరీ మొక్క వేసిన 45 రోజుల నుండి కాపుకు వస్తుందని, స్ట్రాబెరీ సాగు చాలా లాభదాయకంగా ఉందని రైతు తెలిపారు. స్ట్రాబెరీ లను నేరుగా మార్కెట్లో కొనుగోలు చేయవచ్చునని ,లేదా ,స్ట్రాబెరీ లతో జామ్ తయారు చేసి కూడా కొనుగోలు చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏఈవోలు రవీందర్, సాయిరాం, వంశీకృష్ణ పాల్గొన్నారు.

# మాధవను అభినందించిన మట్టా దంపతులు

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (24) :**







సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లు విజయాన్ని ఆకాంక్షిస్తూ మోకాళ్లపై మొక్కు తీర్చుకున్న మండల పరిధిలోని కప్పల బంధం గ్రామ వాసి బీరవల్లి మాధవ్ ను వారి దంపతులు అభినందించారు . అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం రాత్రి సత్తుపల్లి తన నివాసానికి వీర అభిమాని బీరవల్లి మాధవను గ్రామస్తులను ప్రేమతో వారిని ఆహ్వానించి అందరి సమక్షంలో అభినందించి ఘనంగా మాధవ్ కు శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ మక్కువతో ఇలా మొక్కుకోవడం ఎంతో అభినందనీయమని, సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా బీరవల్లి మాధవ్ 176 మెట్లను గౌరీపట్నం వద్ద నిర్మల్ గిరి మేరీమాత ఆలయాన్ని మోకాళ్లపై ఎక్కటం అంత సులభ తరం కాదని, వారు అభిప్రాయపడ్డారు. అభిమానానికి అడ్డు అదుపు లేక , తన అభిమానాన్ని చాటి కుటుంబ సమేతంగా వెళ్లి మొక్కు తీర్చుకోవటం చాలా సంతోష కరమని వారు మాధవ్ ను అభినందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ , మాపై అభిమానం చూపి ఇంత గొప్ప మొక్కుని తీర్చుకొని ప్రజలందరి మనస్సు లు గెలుచుకున్న వ్యక్తి బీరవల్లి మాధవ్ అని, అన్నివేళలా, ఆ గ్రామ పంచాయతీకి అండ దండలుగా నిలిచి ఏ కార్యక్రమాలు చేయాలన్నా అన్ని విధాలుగా, మా సహకారం కప్పల బంధం గ్రామానికి ఎల్లవేళలా ఉంటుందని, మేమందరం కలిసికట్టుగా ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపిరెడ్డి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీల్లో విజేతలు వీరే

**విజేతలకు బహుమతులు ప్రధాన చేసిన టిపిసిసి మేనీ ఫెస్టో కమిటీ సభ్యులు, మాజీ డిసిసిబి చైర్మన్ ముర్వా**

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (24) :** మండల పరిధి చెన్నూరు గ్రామంలో శనివారం స్వర్గీయ గొర్రెపాటి రాదయ్య రెండవ, వర్ధంతి వేడుకలను ఘనంగా చెన్నూరు లో ఆయన కాంస్య విగ్రహము వద్ద గ్రామ ప్రజలు, అభిమానులు జరుపుకున్నారు. అనంతరం రాదయ్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వర్గీయ గొర్రెపాటి రాదయ్య వర్ధంతి సందర్భంగా, చెన్నూరు గ్రామంలో కబడ్డీ పోటీలను నిర్వహించిన విషయము పాఠకులకు విదితమే. అందులో భాగంగా కబడ్డీ పోటీలలో విజేతలకు టి పి సి సి మేనీఫెస్టో కమిటీ సభ్యులు ,మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయబాబు కబడ్డీలో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం మువ్వా చెన్నూరు గ్రామానికి రాదయ్య చేసిన సేవలను మరోసారి ఆయన వేసుకుంటూ ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిది అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మువ్వా విజయబాబు కబడ్డీ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేత దంతాల మెమోరియల్ నర్సులయ్, చెన్నూరు,రూ,20 వేల 16 రూపాయలు , వీటికి గాను,సహకరించిన దాతలు, మాదల గోపాలరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, కందిబండ శేషగిరిరావు , కొడిశాన బాబురావు ,లు ఈ మొదటి బహుమతి ప్రధానం చేసిన వారు వీరు. రెండవ బహుమతిగా ఆంధ్రప్రదేశ్, ఎన్టీఆర్ జిల్లా ,గంపలగూడెం





మండలం, చింతలనర్వ గ్రామానికి చెందిన వారు కై వాసం చేసుకోవడం జరిగింది. ఈ రెండవ బహుమతి ప్రధానం చేసిన వారు పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన స్వర్గీయ దేవవరపు సుబ్బారావు వారి కుమారులు దేవవరపు సత్యనారాయణ, బోసు, ప్రసాదు ,సుబ్బారావు మనుమడు పెద్ద కోరుకొండి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేవవరపు అభిలాష్, రూ,15 వేల 16 రూపాయలు, అందజేశారు.మూడవ బహుమతి విజేతగా అడవి ముద్దులపల్లి నిలిచింది. దీనికిగాను ,దాతలు అదే గ్రామానికి చెందిన కుర్నవల్లి రాములు జ్ఞాపకార్థంగా వారి కుమారులు వెంకటేశ్వర్లు అంకితం చేశారు.

ఇకపోతే నాలుగో బహుమతి విజేతగా చెన్నూరు గ్రామం నిలిచిందని, దాత అదే గ్రామానికి చెందిన స్వర్గీయ సంపచాల అశోక్ జ్ఞాపకం గా తండ్రి చంపచాల ముత్తారావు అంకితం చేశారు. అదేవిధంగా బెస్ట్ రైడర్ గా తిప్పనేని రంగయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు తిప్పనేని కోటేశ్వరరావు అంకితం చేశారు . బెస్ట్ డిఫెన్ డర్ గా, చాట్ల అబ్రహం వారి జ్ఞాపకార్థంగా వారి మనువడు గోపినాథ్ బహుమతిని అందజేశారని అన్నారు. ఇకపోతే షీల్డ్ మన్నే చంటి, రామకృష్ణ ,చిత్తలూరి నాగేశ్వరరావు, సాయిబాబా ఫెర్టిలైజర్స్ కొర్లగూడెం వారు అందజేశారు. కబడ్డీ క్రీడాకారులకు మూడు రోజులు కూడా అన్నదానం ఏర్పాటు చేసిన వారు ఏలూరి రోశయ్య జ్ఞాపకార్థంగా ఏలూరి రామయ్య ఆర్గనైజేషన్ సంగెపు సత్యనారాయణ ఆశీస్సులతో ఈ కబడ్డీ పోటీలను గ్రామ సహాయ సహకారాలతో ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మువ్వా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరులు కాటేపల్లి కిరణ్కుమార్, మాట్టూరి జనార్ధన్, మత్తె గోపాల్, భానొత్ చందునాయక్, గుగులోత్ ప్రసాద్,మాదల బుజ్జి, గంగ్ర ఉపేంద్ర చెన్నూరు గామ నాయకులు మాదల గోపాలరావు, పసుమర్తి మోహన్రావు ,నడిపల్లి రాజేష్, మన్నే చంటి, ఏలూరి వెంకటరామయ్య, కాకర్ల రామకృష్ణ ప్రసాద్,చిరసాని జమలయ్య ,గొర్రెపాటి రఘురాం ,కందిబండ శేషగిరిరావు, పసుమర్తి రాజేంద్ర ప్రసాద్ , కబడ్డీ టీం కమిటీ సభ్యులు ఏలూరి ప్రమోద్, షేక్ ముజీబ్ పాష ,పెనుగొండ వీరేంద్ర, కటుకూరి ఉదయ్ కిరణ్ ,చాట్ల గోపి ,పెనుగొండ నాగేంద్ర, సంగేపు అనిల్ కుమార్. ,కాకర్ల వంశీకృష్ణ,విజేతలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మువ్వా పరామర్శ

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (24) :**

కల్లూరు మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన రాయల పుల్లారావు వారి నాన్న రాయల అనంతరామయ్య ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.అందులో బాగంగా విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ డిసిసిబి చైర్మన్, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు విజయబాబు పుల్లారావు నివాస గృహానికి చెన్నూరు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారిని పరామర్శించారు. ఇది ఇలా ఉండగా, కల్లూరు మాజీ యం పీ పీ భర్త గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యశాల నుండి తిరిగి ఇంటికి చేరుకున్న విషయాన్ని ఆయన దృష్టికి నాయకులు తీసుకువెళ్లగా ,వెంటనే వారి నివాస గృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని వారు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు .అలానే వారికి ధైర్యన్ని నింపారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మువ్వా విజయబాబుల ప్రధాన అనుచరులు ,మన్నే చంటి, దేవవరపు అభిలాష్, రామకృష్ణ,కొంగర రామకృష్ణ, మట్టూరి జనార్ధన్, గుగులోత్ ప్రసాద్, చందు నాయక్, మత్తి గోపాల్ , గంగ్ర ఉపేంద్ర, బుజ్జాయి, కొడవటి కృష్ణయ్య, ఏలూరి ప్రభాకర్ ,గంగ్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు



## పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి

**స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి.**

**ఢిల్లీ రైతు ఉద్యమాన్ని బలపర్చాలి.**

**సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన.**

**నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం.**



వైరాసూర్యమేజర్ న్యూస్:ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మరలా ఉద్యమం చేపట్టి పంజాబ్ రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు మాట్లాడుతూ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కనీసం మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, పంటల ఉత్పత్తి ఖర్చులకు అదనంగా 50 శాతం కలిపి మద్దతు ధర ప్రకటించాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణం, రూరల్ మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, నాయకులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, గుమ్మా నరసింహారావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, సంక్రాంతి నర్సయ్య, నారికొండ అమరేందర్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, ఓర్సు సీతారాములు, తోట కృష్ణవేణి, కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్ జానిమియా, యనమద్ది కృష్ణ, వడ్లమూడి మధు, కామినేని రవి, చిత్తారు మురళి, దేవబత్తిని వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



వైరాసూర్యమేజర్ న్యూస్వైరా నియోజకవర్గం వైరా మండలం పాలడుగు గ్రామం కోసూరి వారి వివాహ మహోత్సవంకు హాజరై నూతన వధూవరులు రామకృష్ణ వెడ్స్ చి,,ల,,సౌ లిఖిత సాయిశ్రీ.లను ఆశీర్వదించి శుభాకంక్షలు తెలిపినఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఈకార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహరావు, పోదిల హరినాథ్, వైరా నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ గంగారావు,పల్లపు కొండలు, పొట్టపల్లి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి, షేక్ సైదా, వెంపటి నాగేశ్వరరావు, తెళ్లురి వీరయ్య,పెద్దపోలు లక్ష్మయ్యా, అష్ణగుర్తి సర్పంచ్ ఇటుకల మురళి, వన్నపురపు వెడుకొండలు, ధరవత్ శంకర్ నాయక్, తెజవత్ స్వామి నాయక్, మోదుగు జనయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "అమ్మకు అన్నం పెడదాం " కార్యక్రమాన్ని ప్రారంభించిన గన్నవరం పంచాయతీ కార్యదర్శి పి. నాగశ్రీ.

**-అమ్మకు అన్నం పెడదాం" కార్యక్రమానికి సహకరించండి : ఆదూరి ఆనందం**



వైరాసూర్యమేజర్ న్యూస్ : వైరా మండలం, గన్నవరం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గన్నవరం గ్రామంలో "అమ్మకు అన్నం పెడదాం" కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి పి. నాగశ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ ఈ గ్రామంలో ఆసరా లేని లేదా దిక్కులేని వృద్ధులు ఎవరైతే ఉన్నారో భవిష్యత్ లో వారందరికీ ప్రతి రోజు మధ్యాహ్నం భోజనాన్ని వారి ఇంటివద్దకే లంచ్ బాక్స్ లు పంపించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతానికి వారానికి ఒక రోజు వారికి భోజనం పెట్టడం జరుగుతుంది అని తెలియజేసారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పి. నాగశ్రీ మాట్లాడుతూ బహుజన అభ్యుదయ సేవా సమితి చేస్తున్న ఈ కార్యక్రమం చాలా గొప్పదని, ఈ కార్యక్రమం చాలా శ్రమతో కూడుకున్నదని, ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన సంస్థ సభ్యులను ప్రతి ఒక్కరు ప్రోత్సాహించాలని వారు కోరారు .అనంతరం వృద్ధులకు భోజనాన్ని వారు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు ఆదూరి మణి, వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,కారుమంచి దావీదు, కారుమంచి స్టాలిన్, దేవమణి, చుంటూ పాల్గొన్నారు.

## సీ సీ రోడ్లకు భూమి పూజ



**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (24) :** మండల పరిధి పెద్ద కోరుకొండి గ్రామంలో నాయకులు దేవవరపు అభిలాష్ ,దేవవరపు సత్యనారాయణ ,మచ్చా వెంకటేశ్వరరావు ,మర్యకట్ల బాలరాజు ,వేమిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ల చొరవతో గ్రామంలో రూ,10 లక్షల రూపాయల వ్యయంతో ఈజీఎస్ నిధుల ద్వారా సీసీ రోడ్లకు వారు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ వేము రతమ్మ, ఇస్సాకు, గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేవవరపు అభిలాష్ ,దేవవరపు సత్యనారాయణ ,మచ్చా వెంకటేశ్వరరావు, మర్యకట్ల బాలరాజు ,( మాజీ డీ సీ సీ బీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ) వేమిరెడ్డి వెంకటరెడ్డి ,వేమిరెడ్డి మోహన్ రెడ్డి, టి డి పి సీనియర్ నాయకులు తాళ్లూరి అచ్చయ్య, టి డి పి గ్రామ యువ నాయకులు, తాళ్లూరి వెంకీ ,మేదరమెట్ల రాము, రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నరు

# యువరైతు మృతికి కేంద్ర ప్రభుత్వ ఎవరైతే మృతికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణం విధానాలే కారణం..

**పంటలకు మద్దతు ధర ప్రకటించాలని కేంద్రంపై రైతుల పోరాటం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 24) భారతదేశంలో వ్యవసాయం చేసే రైతుల సమస్యలు పరిష్కరించాలని,పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల పక్షాన రైతులకు ఉపయోగపడే చట్టాలను చేయాలని రైతు పోరాట నాయకులు అంటుంటే కేంద్ర ప్రభుత్వ నిమ్మకు నీరు ఎత్తినట్టుగా రైతులపై కాల్పులు జరిపి ఈ రైతులు చంపిన ప్రభుత్వం. పంజాబీ సరిహద్దుల్లో పోరాడుతున్న రైతులపై మోడీ ప్రభుత్వం జరిపిన కాల్పుల కారణంగానే యువరైతు మరణించాడని దానికి పూర్తి బాధ్యత వహించాల్సింది మోడీ ప్రభుత్వమేనని మోడీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నిరసన సభలో వజ్రామారావు అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు





కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే నరేంద్ర లు మాట్లాడుతూ గతంలో సంవత్సరం పైగా అన్నదాతలు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు నిర్వహించగా రైతులకు క్షమాపణలు చెప్పి నల్ల చట్టాలు రద్దు చేస్తామని హామీని ఇచ్చి,కనీస మద్దతు ధర చట్టాన్ని చేయకపో పోయిన మాట తప్పిన ఫలితంగా నేడు మరల ఉద్యమం జరుగుతున్నదని ఈ ఉద్యమాన్ని చర్చల ద్వారా గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని బలవంతం చేయాల్సిన ప్రభుత్వం శత్రువులపై దాడి జరిపినట్లుగా డ్రోన్లతో దాడులు పొగ బాంబులు టిఆర్ఎస్ భారీ కేడ్లు మొదలైన వాటిని ప్రయోగించి అన్నదాతల చావుకు కారణమౌతున్నదని నిత్యం రాముని కొలిచే మోడీ ఇలాంటి రైతులపై నిర్బంధానికి పాల్పడడం దుర్మార్గమని విమర్శించారు చనిపోయిన ఎవరైతే కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని అప్పులు రద్దు చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని కనీస మద్దతు ధర చట్టాన్ని ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తలారి దేవ ప్రకాష్ అమాలి యూనియన్ నాయకులు ఆరేలి శ్రీరాములు,సంపత్,రాయుడు తిరుపతయ్య బాబు రాజు చింతల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం

**జక్కేపల్లి బాలికలదే పై చేయి**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**శ్రీ సత్యసాయి ట్రస్ట్ వారు కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీ పరీక్షలలో రెండు మండలాల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జక్కేపల్లికి చెందిన బాలికలు వినీత, తులసీప్రియ, సుమప్రియ అనే ఈ ముగ్గురు బాలికలు తమ ప్రతిభను కనబరిచారు . వారికి సత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వారు శుక్రవారం నిర్వహించిన నేలకొండపల్లి లో పరీక్షల్లో ప్రతిభను కనబరిచిన ఈ ముగ్గురు బాలికలకు వారు బహుమతులు ప్రధానం చేశారు . ఈ ముగ్గురు బాలికలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది రవికుమార్, వెంకట నరసయ్య, ఉపేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, రామకోటి, అపరజిత, మంగీలాల్, ఉపేందర్ గ్రామ పెద్దలు విద్యార్థిని ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వారిని అభినందించారు.

# 27న బోనకల్ లో బీజేపీ విజయ సంకల్ప యాత్ర

**బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** బీజేపీ విజయ సంకల్ప యాత్ర ఈ నెల 27న బోనకల్ మండల కేంద్రంకు చేరుకుంటుందని, ఈ యాత్రను దిగ్విజయం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన బీజేపీ మండల నాయకులతో కలిసి బోనకల్ లో విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడతూ ఈ యాత్రలో పలువురు బీజేపీ పార్లమెంటరీ బోర్డు మెంబర్ లక్ష్మణ్, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే లు పాల్గొంటారన్నారు. ఈ విజయ సంకల్ప యాత్ర ఫిబ్రవరి 25న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఛత్తీస్గడ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర భద్రాచలం నుండి పాల్వంచ,కొత్తగూడెం,దమ్మపేట సత్తుపల్లి, కల్లూరు,



వైరా, మధిర నుంచి బోనకల్ కి చేరుకుంటుందని, ఈ యాత్రలో భాగంగా వివిధ రంగాలకు, సంఘాలకు, చెందిన అనేక మంది ప్రముఖులను కలుసుకుంటామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ ని మూడవ సారి ప్రధాన మంత్రి పదవిని అధిష్టించేలా ఆశీర్వదించాలని కోరతామన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు బీజేపీ పట్ల సానుకూలంగా స్పందిస్తున్నారని వారు చెబుతూ, ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఖమ్మం నియోజక వర్గాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన నేతగా వెలుగొందుతున్నారని వారు వెల్లడిస్తూ, మోడీ ప్రభుత్వం దేశంలో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిరం నిర్మాణం సాకారం, అలాగే, చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు, డిజిటల్ పేమెంట్లు, జన్ దన్ యోజన పథకం అమలు, తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు, కాజీపేట లో రైల్వే వ్యాగన్ యూనిట్, బీబీ నగర్ లో ఎయిమ్స్, నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, మూడోసారి ముచ్చటగా ప్రజల ముందుకు వస్తున్నారని, మళ్ళీ మోడీని గెలిపించి ప్రధాన మంత్రిని చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గుగులోతు నాగేశ్వరరావు బాల బిక్షపతి, కారంగుల మురళీ కృష్ణ తాళ్లూరు సురేష్ గంగుల నాగయ్య జె రవి కాలసాని పరుశురాం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యోగా పోటీలలో పతకాలు సాధించిన యస్.బి.ఐ.టి. విద్యార్ధినులు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** యోగ ప్రచార సమితి తెలంగాణ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చి యోగ పతకాలు సాధించారు. ఈ పోటీలలో ఇంజనీరింగ్ విద్యార్థినులు న్యాయనిర్ణేత మరియు యోగ గురువు శ్రీ కోదండరామ్ మరియు యోగ గురువు శ్రీ బోసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పలు ఆసనాలు ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యోగా ద్వారా శరీరాన్ని స్ట్రెచుల్గా ఉంచుకోవచ్చని, మనస్సును రిలాక్స్ చేయడంతో పాటు కంటి నిండా నిద్రపోవటానికి యోగా సాయం చేస్తుంది అన్నారు. ప్రతి రోజు యోగ చేయడం ద్వారా ఎముకల ఆర్యోగ్యాన్ని పెంచుకోవడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చన్నారు. యోగాలో ప్రతిభ కనపర్చిన విద్యార్థునులకు పతకాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ ఝాన్సీలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి, వైస్ ప్రిన్సిపల్ డా౹౹ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి ఆర్ధిక సాయంగా రూ. 20వేల పింఛన్ ను ప్రకటించిన రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్

**జాఫర్ ను అభినందించి సత్కరించిన ఖమ్మం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు**

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)24 : 'మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం' అనే నాటి పాటకు సారూప్యమే 78 సంవత్సరాల రిటైర్డ్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్. ప్రభుత్వ ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని సంక్షేమ పథకాల అమలులో 'నేను సైతం' అనే దృక్పథంతో తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ రూ. 20వేలను ఖమ్మం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు విలేకరుల సమావేశంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం నగరానికి చెందిన ఏఆర్ రిటైర్డ్ కానిస్టేబుల్ (పిసి 1336) గులాం జాఫర్ పాల్గొని మాట్లాడుతూ.. తాను 1981లో కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందానన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించి ప్రజా సంక్షేమ పథకాల అమలుకోసం తన వంతుగా పాటుపడుతున్నానని అన్నారు. అలాగే జిల్లాలో ఆర్థికంగా ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, డాక్టర్లు, ఆసుపత్రి యాజమాన్యాలు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అధిక మొత్తంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ సాయం చేసుటలో ఖమ్మం




జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సలీం పాల్గొన్నారు. 78 ఏండ్ల వయసులో కూడా తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ మొత్తాన్ని మానవత్వంతో రాష్ట్ర ప్రభుత్వానికి సాయంగా అందిస్తున్న గులాం జాఫర్ ను జర్నలిస్టులు అభినందించారు

# మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన సీఈఓ

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: ఏన్కూర్ లోని మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జిల్లా పరిషత్ సీఈఓవినోద్ సందర్శించారు. రికార్డులు, పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య, త్రాగునీటి సమస్య లేకుండాచూడాలన్నారు. తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఈఈ వెంకటరెడ్డి,ఎండిపి రమేష్, సూపరిడెంట్ తుమ్మలపల్లి కృష్ణ, పాల్గొన్నారు.



# పంటకాలువపై కథనానికి కదిలోచ్చిన అధికారులు

**సూర్య మేజర్ న్యూస్**
**వార్త కథనానికి స్పందన**
**సమస్యపై స్పందించిన సూర్య కు అభినందనలు తెలిపిన రైతన్నలు**
**పంట కాలువలో చెత్తా చెదారం వేస్తే చర్యలు తప్పవు**
**ఎన్ఎస్పీ డిఈఈ తమ్మారపు వేంకటేశ్వర్లు**






బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని ఖమ్మం బస్టాండ్ సెంటర్ వద్ద కూడలి ప్రాంతంలో ఎన్ఎస్పీ నారాయణపురం మైనర్ పంట కాలువ రోజురోజుకీ మురికి కూపంలా మారడంతో ఫిబ్రవరి 23న 'సూర్య దినపత్రిక మేజర్ న్యూస్' లో వచ్చిన పంట కాలువనా!... మురికి కాలవనా! కథనానికి ఎన్ఎస్పి అధికారులు కదిలోచ్చారు ఎన్ఎస్పి సిబ్బంది పంట కాలువలోకి దిగి చెత్తా చెదారాన్ని శుభ్రంగా తొలగించి చెత్తను తగులబెట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పీ డిఈఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నదాతల పంటలకు సాగునీరు అందించే పంట కాలువలో స్థానికులు, వ్యాపారులు చెత్తాచెదారం వేయరాదన్నారు. చెత్తాచెదారం కాలువలో వేయడం వల్ల సాగ%తీ% జలాలు వచ్చినప్పుడు సాగునీరు క్రిందకు వెళ్లకుండా చెత్తాచెదారం అడ్డుకోవడం వల్ల రైతులు వేసిన పంటలకు సరియైన సమయంలో సాగునీరు అందక ఆందోళన, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానికులు, వ్యాపారులు చెత్తాచెదారంను గ్రామ పంచాయితీ కార్యాలయం ఏర్పాటు చేసిన ట్రాక్టర్ లోనే వేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ స్థలాలను కూడా పరిశుభ్రంగా ఉంచే బాధ్యత మనందరిపై వుందన్నారు. ఎవరైనా పంట కాలువలో చెత్తాచెదారం వేసి మురికికూపంలా మారిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈ రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, లస్కర్ మేకల మదార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని విద్యను అందించడమే తమ అభిమతం

**అట్టహాసంగా హార్వెస్ట్ ప్రైమరీ స్కూల్ 22వ వార్షికోత్సవం.**








ఖమ్మం (సూర్య బ్యూరో): ఒత్తిడి లేని విద్యను స్టూడెంట్స్ కు అందిస్తూ భరోసా కల్పించడమే తమ అభిమతమని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్ స్పష్టం చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని పాకబండబజార్ లో ఉన్న హార్వెస్ట్ స్కూల్ ప్రాంగణంలో ప్రైమరీ స్కూల్ 22వ వార్షికోత్సవం ను నిర్వహించారు. తొలుత కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బోడేపూడి శైలజ, స్కూల్ కరస్పాండెంట్ రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతి రెడ్డి అటెండయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మారుతున్న కాలనికనుగుణంగా విద్యావిధానంలో మార్పుకు తగ్గట్లుగా హార్వెస్ట్ విద్యాసంస్థల ను నెలకొల్పి 2 దశాబ్దాలకు పైగా ఎంతోమందిని ఉన్నత విద్యాలయాలకు పంపించడం సంతోషంగా ఉందన్నారు. చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తమ విద్యాసంస్థలో చదువుతో పాటు సాంకేతిక రంగాలకు సంబంధించి స్టూడెంట్స్ కు విలువైన అవగాహన కల్పించడంలో ముందుండన్నారు. వార్షికోత్సవ వేడుకలో చిన్నారుల నృత్యాలు, యోగా, కరాటే, పిరమిడ్, కర్రసాము విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ వారి తల్లిదండ్రులు... టీచర్లు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. జిఆర్పి ఎస్ఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం బోనకల్ రైల్వే విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఎగువ రైల్వే ట్రాక్ పై కేరళ ఎక్స్ ప్రెస్ కిందపడి మృతి చెందాడు. మృతుని వయసు 40 సంవత్సరాలు. మృతుడి చిరునామా కి సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదు. అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు వారి సిబ్బంది సహకారంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిఆర్పి ఎస్ఐ భాస్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రంగరావు, యడ్ల బంజర్లలో పర్యటించిన మట్టా దయానంద్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి మండలం రంగారావు బంజర్ గ్రామానికి చెందిన పుచ్చకాయల శ్రీనివాసరెడ్డి కుమారుడుకు ఇటీవల వివాహం జరగగారాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి నివాసంలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు సోదరుడు యడ్ల బంజర్ గ్రామానికి చెందిన సోమరాజు ప్రసాద్ ని మట్టా దయానంద్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమరాజు సీతారామారావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం సాధించాలంటే చదువును ఇష్టం తో చదవాలి









**ఖమ్మం (సూర్య బ్యూరో):** విద్యార్థులు చదువు ను కష్టపడి కాకుండా ఎంతో ఇష్టపడి చదవటం వారికి ఎంతో అవసరమని ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు మామిల్లగుడెం కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు అన్నారు. నగరం లోని స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో వి.డి.ఓస్. కాలనీ లోని తెలంగాణ నారాయణ స్కూల్ మామిళ్ళ గూడెం లోని మోంటెస్సోరి హై స్కూల్ సంయుక్తంగా నిర్వహించిన పాఠశాలల వార్షికోత్సవాన్ని ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు ఖమ్మం కార్పోరేషన్ 49వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దుద్దుకూరి వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థుల్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి తన జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాకారం చేసుకునే దిశగా తన వంతు ప్రయత్నం చేయాలని, అలాగే చదువుతో పాటు ప్రతి విద్యార్థి ఆటలు కళలు పట్ల కూడా మక్కువ పెంచుకోవాలని" అన్నారు. పాఠశాల డైరెక్టర్లు లక్కిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, గన్నవరపు చంద్రశేఖర్ రావు మరియు కొదుమూరి నాగపవన్ లు మాట్లాడుతూ 'తమ పాఠశాలలలో రెగ్యులర్ చదువుతో పాటు ఫౌండేషన్ విద్య పై దృష్టి పెట్టి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని, క్రీడలతో కూడా తగు ప్రాధాన్యం ఇస్తామని, తమ పూర్వ విద్యార్థులు ప్రస్తుతం దేశం లోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో సీట్లు సంపాదించుకున్నారని , అది తమ పాఠశాలలకు ఎంతో గర్వ కారణం అని " అన్నారు. పలు అంశాలలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రతిభ చూపిస్తున్న పూర్వ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన కళా రూపాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. వారు ప్రదర్శించిన బతుకమ్మ, బోనాలు, మేడారం జాతర విశిష్టత, రామాయణం లోని ముఖ్య ఘట్టాలు పిరమిడ్స్ అందరి ఒళ్ళు గగుర్పాటు చెందేలా చేశాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ నరేంద్ర వర్మ, వైస్ ప్రిన్సిపల్ సింహ రాజు మాంటిసోరి ఇన్చార్జి సందీప్, నాగనాథ్, కమల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే లాస్య నంధిత మృతి

**-సంతాపం తెలిపిన రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సికింద్రాబాద్ కంటోన్మెంట్ యువ బిఆర్ఎస్ మ్మెల్యే లాస్య నంధిత ఆక్సిడెంటల్ మృతి పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ప్రజా సేవలో వరసత్వాన్ని కొనసాగిస్తూ కాంటోన్మెంట్ ప్రజల మన్నలు పొందిన యువ మ్మెల్యే లాస్య నంధిత ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమన్నారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మృతురాలి లాస్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

# తుమ్మల చెరువు కట్ట ఆక్రమణకు గురవుతుంది.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని మొండికుంట, తుమ్మలచెరువు, పంచాయతీ సరిహద్దుల్లో గల కాకతీయుల కాలంలో ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువు హద్దులుగా ఉన్నటువంటి కట్టను కొందరు నరికి పోడు వ్యవసాయం చేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఫారెస్ట్ అండ్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని ఆక్రమణకు గురి అవుతున్న భూములను కాపాడాలని ఆయకట్టు రైతులు తెలియజేస్తున్నారు.

## తుమ్మల చెరువులో వ్యక్తి మృతదేహం.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) మండలపరిధిలోని తుమ్మల చెరువులో వ్యక్తి మృతదేహం కనిపించినట్లు స్థానికులు పోలీస్ స్టేషన్ కి సమాచారం తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే అశ్వాపురం ఎస్ఐ సురేష్ కుమార్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి పరిసర ప్రాంతాల వారికి సమాచారం అందజేశారు. స్థానికంగా మృతదేహాన్ని ఎవరు గుర్తించకపోగా అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తి స్థానికుల ఆధారంగా కేసు నమోదు చేసి కేస్ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎస్ సురేష్ కుమార్ తెలియజేశారు.

# కార్యకర్తకు నివాళి అర్పించిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట టౌన్, (మేజర్న్యూస్)-మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నార్లపాటి శ్రీను శనివారం గుండెపోటుతో మరణించారు. సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేరాయిగూడెం వెళ్ళి నార్లపాటి శ్రీను భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మిండా హరిబాబు, నాయకులు నార్లపాటి రాములు, నండ్రు రమేష్, జూపల్లి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం.



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు పట్టణ కేంద్రంలో హనుమాన్ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన తలారి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతుల కుమారుడు శ్రావణ్ ,రమ్య వివాహ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**

**-జాతీయ లోక్ అదాలత్ పై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం**




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )- మార్చి 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని శనివారం జిల్లా కోర్టు హాలులో పోలీస్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. సాయి శ్రీ, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. శివ నాయక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. విజయ్ కుమార్, ఎ పీపీ లు విశ్వశాంతి, లావణ్య, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, కొత్తగూడెం కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు,లైజన్ ఆఫీసర్ వీరబాబు,హరగోపాల్ కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మామిళ్ళవారిగూడెంలో కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలు

అశ్వారావుపేట రూరల్, (మేజర్న్యూస్)-మండలంలోని మామిళ్ళవారిగూడెం పాఠశాలలో శనివారం కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 7 టీమ్లు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో తిరుమలకుంట పాఠశాల విద్యార్థులు ఎం ప్రణయ్ కుమార్, జి సురేష్, లక్ష్మణ్, ఆర్ లాస్య, పి అజయ్లు సాధించగా ద్వితీయ స్థానంలో ఉసిర్లగూడెం టీమ్, తృతీయ స్థానంలో మామిళ్ళవారిగూడెం, చతుర్ధ స్థానంలో రెడ్డిగూడెం పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. విజేతలకు జ్ఞాపికలతో పాటు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ, బాబురావు, కృష్ణ కుమారి, రాము, ఫణి కుమారి, వసంత, రజని తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చర్ల , సూర్య (మేజర్ న్యూస్)- పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో గత ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు. శనివారం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.41 మంది లబ్ధిదారులకు రూ. 41,04,756 విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని ఈ పథకాలు ప్రతి పేదవాడికి కొండంత అండగా నిలిచాయని పెళ్లి చేయాలంటే ఇల్లో భూమో, జీతాలు చేసే పరిస్థితి లేకుండా, ఈ పథకాల ద్వారా ప్రతి తల్లిదండ్రులకు భారం లేకుండా ఉంటుందని తెలియజేశారు. అంతేకాకుండా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం లక్ష రూపాయలు తులం బంగారు కూడా ప్రకటించిందని ఆ పథకాలు కూడా త్వరలోనే అమలు చేస్తారని తెలియజేశారు, మండలంలో చూసినట్లయితే మిర్చి తోటలో ఎక్కడ చూసినా నల్లి వల్ల వైరస్తో రైతులు చాలా నష్టపోయారని ఎన్నో ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఆర్థికంగా ఈ సంవత్సరం రైతులు చాలా నష్టపోవాల్సి వస్తుందని మిర్చి రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని ప్రతి రైతుకి నష్టపరిహారం దిశగా ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల తహసీల్దార్ వెంకటేశ్వరావు , డిప్యూటీ తహసీల్దార్ భరణి బాబు, జెడ్పీటీసీ ఇరప శాంత, ఎంపీపీ కోదండరామయ్య, చర్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు,తెగడ ఎంపీటీసీ మీడియం శోభారాణి, చర్ల ఎంపీటీసీ మడకం పద్మజ , మరియు చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, ప్రధాన కార్యదర్శి పోలిన లంకరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో విజయాలు సొంతం

**-సీనియర్ క్రీడాకారుడు కుప్పరపు వీరబాబు**

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - క్రికెట్ పోటీల్లో 11 మంది సభ్యులు సమిష్టి కృషితో పోటీ పడినప్పుడు మాత్రమే అవతల జట్టును ఓడించగలుగుతారని సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు వీరబాబు అన్నారు. సాధన మైదానంలో రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రవీణ్ మెమోరియల్ క్రికెట్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఇరుజట్ల కెప్టెన్ల సమక్షంలో టాస్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతిభకు సముచిత స్థానం ఉందని అన్నారు. ప్రతిభ కలిగిన వారిని వెతికి పట్టుకొని మరీ మంచి అవకాశాలు కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. క్రీడల్లో రాణించాలంటే నిరంతర సాధన అవసరమని యువకులు కఠోరసాధన చేయడంతో పాటు సాంప్రదాయ క్రికెట్ ను ఆడుతూనే మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్తగా వచ్చిన మార్పులను సైతం అవగాహన చేసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఇరుజట్లలో ఏ జట్టు విజయం సాధించినా అంతిమంగా క్రికెట్ దే విజయంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎలాంటి రాగాద్వేషాలు లేకుండా స్నేహపూర్వక వాతావరణం లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షులు యెర్రా కామేష్, 5వ వార్డు కౌన్సిలర్ తలుగు అనిల్, మట్టపర్తి రమేష్, బండి విజయ్ భాస్కర్లి తదితరులు పాల్గొన్నారు.



## పలు దశ దిశ కర్మలకు హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణం లోని 7వ వార్డ్ లో శశిరాజ్ గౌడ్ (లేట్ ) అమ్మ రాజమ్మ దశదిన కర్మలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరు అయ్యారు.రాజమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. అనంతరం 3వ వార్డ్ లోని రాకేష్ వాళ్ళ అమ్మ విక్టోరియా ( ఎక్స్ గౌట్ టీచర్ ), 24 వ వార్డ్ కి సంబందించిన లేట్ దుర్గా రావు( ఎస్ఐ) అమ్మ ఆలుగల్ల లక్ష్మి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, జనరల్ సెక్రటరీ ఎండీ జాఫర్, ఉపాధ్యక్షులు ఐసాక్, జెట్టి కిషోర్ యాదవ్, మడుగు సంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్ రావు, ఈసం నరసింహ రావు, సాగర్, మంద శ్యామ్,మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప తదితరులు ఉన్నారు.

## నేడు జరిగే బైక్ ర్యాలీ, కార్నర్ సమావేశాన్ని జయప్రదం చేయాలి




**– బిజెపి రాష్ట్ర నాయకులు మార్తినేని**

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 20 న ప్రారంభమైన బిజెపి విజయసంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం మణుగూరు పట్టణంలో గల అంబేద్కర్ సెంటర్ లో నిర్వహించు బైక్ ర్యాలీ, కార్నర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి క్రమశిక్షణ సంఘం చైర్మన్ కాకతీయ క్లస్టర్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు పిలుపునిచ్చారు. మణుగూరులో ఈ యాత్రకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జాతీయ కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ 25 న నరిగే యాత్రకు ముఖ్యఅతిథిగా కామారెడ్డి బిజెపి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. 10 సంవత్సరాల నరేంద్ర మోదీ పరిపాలనలో భారతదేశం సుభిక్షంగా ఆర్థికంగా ఎంతో అభివృద్ధిని సాధించిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో 3 వ సారి ప్రధానమంత్రిగా మళ్లీ నరేంద్రమోదీయే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మరోసారి మోదీ సర్కార్ అనే నినాదంతో తలపెట్టిన ఈ విజయ సంకల్ప యాత్ర ద్వారా ప్రజల యొక్క ఆశీర్వాదం పొందేందుకు ఈ యొక్క సమావేశాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఐకార్ మెంబర్ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు జాడీ దేవేంద్ర వరప్రసాద్, నియోజకవర్గ నాయకులు పోడియం బాలరాజు, మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కోలా భాస్కర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్ రెడ్డి, కల్లూరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటేరియట్లో వినతిపత్రం అందజేసిన ఉద్యమసమితి నాయకులు




**– ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చాలని వినతి**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించి, వారి ఆకాంక్షలను నెరవేరుస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి 1969 ఉద్యమకారుల సమితి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉద్యమకారులు శనివారం హైదరాబాద్లోని సెక్రటేరియట్లో రెవిన్యూ అధికారులను కలిసి వినతి పత్రం అందజేసినట్లు సమితి ప్రధాన కార్యదర్శి కేజీఎస్.మాథ్యూస్ తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలను కలిసి 1969 ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఉద్యమకారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి కలెక్టర్ తీసుకువెళ్ళారని, ఈ మేరకు రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి తమకు పిలుపు వచ్చిందని కేసీఎస్ మాథ్యూస్ తెలిపారు. ఉద్యమకారుల సంఘం నాయకులమైన మేము సెక్రటేరియట్కు వెళ్ళి రెవిన్యూ అధికారులను కలిసి తమ సమస్యలను సవివరంగా చెప్పినట్లు ఆయన తెలిపారు. వినతిపత్రం అందజేసి, తమ డిమాండ్లను అందులో పొందుపరిచామని తెలిపారు. అధికారులు సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని సీఎంకు వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. సెక్రటేరియట్లో అధికారులను కలిసి వినతిపత్రం అందజేసినవారిలో ఎస్.డి. నిజాముద్దీన్, టి.రాంచందర్, సైలేందర్, సీతారామయ్య, గౌస్, యాదగిరి, బ్రహ్మచారి, లక్ష్మీనారాయణ, డి. నాగేశ్వరరావు, ఆర్.సత్యనారాయణ, జయరాజ్, రాజమల్లు, ఏలియా, తదితరులు ఉన్నారు.

## వేసవి కాలం దృష్ట్యా, విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తే కుండా చూస్తాం.

**–సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రమేష్,**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – వేసవి కాలం దృష్ట్యా, విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తే కుండా చూస్తామని ఆపరేషన్ సర్కిల్, టీఎస్ఎన్పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రమేష్ శనివారం ప్రకటన విడుదల చేసారు. విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు తెలిపారు. రాబోవు వేసవి కాలం దృష్ట్యా, విద్యుత్ సరఫరాకు, ఇతరత్రా సమస్యలకు సంబంధించి జిల్లా విద్యుత్ కార్యాలయంలో సర్కిల్ ఆఫీసు లో 24 గంటలు కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినియోగదారుల విద్యుత్ సరఫరా సంబంధించి సమస్యలు తలెత్తినట్లయితే కంట్రోల్ రూము 7901628365 ఫోన్ నెంబరుకు, తెలియపరచాలన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం ...

**–నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న కిడ్స్ మాస్టర్ చెఫ్ కార్యక్రమం**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక నెహ్రూ నగర్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాస్టర్ చెఫ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. నారాయణ పాఠశాల పాల్వంచ శాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ ఎంపిడివో కె విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారు.మాస్టర్ చెఫ్ కార్యక్రమం లో భాగంగా తల్లిదండ్రులు స్వయంగా వారు చేసిన వంటలతో స్టాల్స్ ఏర్పాటు చేసి, విచ్చేసిన అతిథులకు రుచి చూపిస్తూ.. చిన్నారులకు రుచికరమైన వంటకాలు సిద్ధం చేస్తేనే వారు ఇష్టంగా తింటారని, ఎదిగే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యానికి దోహదపడే పదార్థాలతో నోరురూరించే విధంగా తయారుచేసిన వాటిని ప్రదర్శిస్తూ వాటిలో ఉండే పోషక విలువలను వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధి కె.విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చాలా మంది పిల్లలు పోషకాహార లోపాలతో ఇబ్బంది పడుతున్నారని, దానిని అధిగమించడానికి నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ కార్యక్రమం ద్వారా రోజు తినే ఆహారంలోని పోషక విలువలని విద్యార్థులకు అలవర్చడానికి ఇది ఒక మంచి ప్రయత్నమని, పాల్వంచ నారాయణ పాఠశాల పిల్లలు చక్కని ఆరోగ్యంతో ,ఉత్సాహంతో కనపడుతున్నారని, మంచి పోషకాహారం అందిస్తున్న తల్లితండ్రులను, నానమ్మలు, అమ్మమ్మలను అభినందిస్తూ ఆరోగ్యకరమైన పోషకాహార అలవాట్లను అలవాటు చేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. మన ప్రాచీన వంటకాల విశిష్టతను తెలియజేస్తూ, పిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వకూడదని , తల్లితండ్రుల చేత ప్రతిజ్ఞ చేయించారు.వాటి వలన కలిగే దుష్పరిమాణాలను వివరిస్తూ అవగాహనా కలిగించారు.విశిష్ట అతిధి నారాయన ఖమ్మం జిల్లా ఏజిఎం సంగ వేణుగోపాల్ మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో ప్రతినెల న్యూట్రిడీల్ ఆక్టివిటీ ద్వారా కాలానుగుణంగా దొరికే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు విద్యార్థులకు విధిగా తినడం అలవాటుచేశామని తెలిపారు.విశిష్ట అతిధి ఖమ్మం జోన్ ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ మాట్లాడుతూ ఈ రోజు నారాయణ పాఠశాలలో సంపూర్ణ పోషకాలతో అద్భుతంగా, రుచికరమైన వంటలు చేసిన విద్యార్థుల తల్లులను అభినందించారు. నారాయణ పాఠశాల పాల్వంచశాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో జంక్ ఫుడ్ ని నిషేదించామని, ప్రతిరోజు వాటర్ బెల్ ద్వారా పిల్లలతో విధిగా వాటర్ తాగించడం, స్నాక్స్ సమయంలో పిల్లలు పండ్లు, క్యారట్ , బీట్రూట్, ఇంట్లో తయారుచేసిన పదార్థాలు తినేవిధంగా పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు.ముఖ్యఅతిధి విజయభాస్కర్ రెడ్డి వంటలపోటీ విజేతలు, సిబ్బంది చిరు సన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్, బహుమతులు అతిధులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఏం.పద్మ, ఏడి రామకృష్ణ, ఉపాధ్యాయులు యు.ఆమని, పి.మాధవి, జి.శ్రావణి, జి.అనూష, పిఈటి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జిల్లా ఐఎన్‌టియూసి అదనపు ప్రధాన కార్యదర్శి గా గుత్తుల సత్యనారాయణ




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఎన్ టియూసి అదనపు జిల్లా ప్రధాన కార్యదర్శి గా గుత్తుల సత్యనారాయన ను జిల్లా ఐఎన్‌టియూసి అధ్యక్షులు ఎస్ కే . జలీల్ నియమించడం జరిగింది. ఈమేరకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కార్యాలయంలో ఐఎన్ టియూసి నాయకులు గుత్తుల సత్యనారాయణ కు నియామకపు ఉత్తర్వులు అందించడం జరిగింది. గుత్తుల సత్యనారాయణ కార్మిక నాయకుడిగా విశేష అనుభవం, కార్మికులతో సత్సంబంధాలు ఉండడం జరిగింది. వారి సేవలను జిల్లాలో అసంగటిత కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ ను ఐఎన్ టియూసిపతాకం క్రింద సంఘటిత పరచుటకు జిల్లా ఐఎన్ టియూసి ని బలోపేతంచేయుటకు వినియోగించుకోవడం జరిగింది. జిల్లా ఐఎన్ టియూసి, రాష్ట్ర, కేంద్ర నాయకత్వ సూచనల మేరకు కార్మిక ఉద్యమాలను బలోపేతంచేయుటకు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రభుత్వరంగ పరిశ్రమల ప్రైవేటీకరణను ప్రతిగటిస్తూ, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూ, కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయుటకు గుత్తుల సత్యనారాయణ సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా ఐఎన్ టియూసి అధ్యక్షులు జలీల్, సింగరేణి ఐఎన్ టియూసి ప్రధాన కార్యదర్శి త్యాగరాజన్ లు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పీతాంబరం రావు, సింగరేణి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ . రజాక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. మధుసూదన్ రావు (చిన్ని ), జె.శ్రీనివాస్, పోషాని శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డాకుల రాజేశ్వరరావు ను పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల గుండె సంబంధిత శాస్త్రచికిత్స లు చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బి ఆర్ యస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ను పట్వారిగూడెం లోని ఆయన నివాసంలో బి ఆర్ యస్ జిల్లా అధ్యక్షులు, యం ఎల్ సి తాతా మధు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యం విషయంలో అధైర్య పడవలసిన అవసరం లేదని పార్టీ అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా కలిగించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారులు చుంచు విజేయ్ కుమార్, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, రైతు సమితి సభ్యులు దారా యుగంధర్,మందలపల్లి ఎంపీటీసీ అజేయ్ కుమార్,కోప్షన్ సభ్యులు షేక్ బుడే,మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తుళ్లూరి



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని గొందిగూడెం గ్రామ వాస్తవ్యులు ఏనిక కామరాజు–చాందిని, దంపతుల ఏకైక కుమార్తె వధువు"రోషిని–అన్వర్ "ల, వివాహ వేడుకల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య హాజరై నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోగొందిగూడెం మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొమరం గంగరాజు, వెంకటాచారి, గొల్లగూడెం మాజీ సర్పంచ్ పొడియం అనిల్ కుమార్, గ్రామ పెద్దలు పాయం సర్వేశ్వరరావు, షేక్ బాషా, ఏనిక వీరస్వామి, షేక్ పాషా, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌సి లో సెలెక్టెడ్ బీఈడీ అభ్యర్థులకు తక్షణమే నియామక ఉత్తర్వులు అందించాలి

**–టిటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బానోత్ రాములు నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి....**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–డిఎస్‌సి లో సెలెక్టెడ్ బీఈడీ అభ్యర్థులకు తక్షణమే నియామక ఉత్తర్వులు అందించాలని టిటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు బానోత్ రాములు నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ 2008 డిఎస్సి నోటిఫికేషన్ లోని నిబంధన ప్రకారం మెరిట్ సాధించి నియామక ఉత్తర్వు కోసం వేచి ఉన్న సందర్భంలో ఎస్జీటీ పోస్టులో రిజర్వేషన్ డిఈడి వారికి 30 శాతం అని 2009 జనవరి 29న జీవో నెంబర్ 28 తీసుకొచ్చి 2008 డి ఎస్ సి నోటిఫికేషన్ ప్రకారం మెరిట్ సాధించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 3500 బిఈడి అభ్యర్థుల జీవితాలను ఈ జీవో అగమ్య గోచరంగా మార్చిందన్నారు. ఇప్పటికి న్యాయం కోసం గత 15 ఏళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ చెందిన 2300 అభ్యర్థులు కు అక్కడి ప్రభుత్వం మూడేళ్ల క్రితం పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయడం జరిగింది. గత మూడేళ్లుగా వారు పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. కానీ నీళ్లు, నిధులు, నియామకాలు, నినాదంతో కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రం తెలంగాణలో మాత్రం గత 15 ఏళ్లుగా సుమారు 1200 మంది అభ్యర్థులు ఒకవైపు న్యాయస్థానంలో పోరాటం చేస్తూ మరొకవైపు ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసినా గత ప్రభుత్వం హామీలకే పరిమితమైంది తప్ప న్యాయం చేయలేదన్నారు. అప్పట్లో నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ కూడా బిఈడి మరియు డిఇడి అభ్యర్థులకు కామన్ మెరిట్ ప్రకారమే పోస్టింగ్ ఇవ్వాలని తీర్మానించిందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని అనుసరించి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2010 జూన్ 21న జీవో నెంబర్ 27 ని విడుదల చేస్తూ అందరికీ కామన్ మెరిట్ ప్రకారమే పోస్టింగ్ ఇవ్వాలని సూచించింది.. జీవో నెంబర్ 27 ప్రకారమే పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని గౌరవ సుప్రీంకోర్టు 2013 జూలై 15న రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించింది.. 2017 ఫిబ్రవరి 8 హైకోర్టు ధర్మాసనం, 2022 సెప్టెంబర్ 27లో గౌరవ తెలంగాణ హైకోర్టు బీఈడీ అభ్యర్థులకు పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశించింది. కానీ అప్పటి ప్రభుత్వం వారి గోడును, న్యాయస్థానం తీర్పును పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత గౌరవ తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి న్యాయస్థానం తీర్పును అనుసరించి 2008 డిఎస్‌సి లో మెరిట్ సాధించిన సుమారు 1200 మంది బిఈడి అభ్యర్థుల్ని ఎస్జీటీలుగా నియామక ఉత్తర్వులు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా ఫ్యామిలీ ఫేస్ట్



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని విద్యానగర్ లోని శ్రీ చైతన్య స్కూల్లో ప్రతినెలా జరిగే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఈనెల ఫ్యామిలీ ఫెస్టి నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించడానికి ప్రతినెల ఏదో ఒక అంశంపై స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తారు ఈనెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఫ్యామిలీ ఫెస్ట్ నిర్వహించి విద్యార్థిని విద్యార్థుల్లో తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని ప్రేమను చూపే ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని ఫ్యామిలీ ఫెస్ట్ ఘనంగా నిర్వహించి విద్యార్థిని, విద్యార్థుల్లో తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని పెంపొందింప చేయడానికి తోడ్పడేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ విద్య శ్రీధర్ లను తల్లిదండ్రులు కొనియాడారు. డీన్ కవిత జ్యోతి శ్రీ చైతన్య పాఠశాల సాధించిన విజయాలను ఒక్కొక్కటిగా వివరించారు. ప్రిన్సిపల్ వీరన్న పిల్లలలో నైతిక విలువలు ఎలా పెంపొందించాలి, ఇంటి దగ్గర వారు ఏ విధంగా ప్రవర్తించాలి దానికి తల్లిదండ్రులు ఏ విధంగా వారికి సహాయపడాలి అనేది వివరించారు. శ్రీవిద్య, శ్రీధర్, ఏజీఎం జయప్రకాష్, కోఆర్డినేటర్లు జయరాజు, వెంకట్ లను అభినందించారు.

## ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం.





పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని పినపాక వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలకు పినపాక వైద్యాధికారి దుర్గా భవాని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు, వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య లక్షణాలు ఉంటే తగిన జాగ్రత్తలు పాటిస్తూ, వైద్యులను సంప్రదించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధుల పట్ల అప్రమత్తతే ఔషధమని విద్యార్థులకు సూచనలు చేశారు. వేసవి కాలం కావడం వల్ల ఎక్కువగా నీరు, కొబ్బరి నీళ్లు, గ్లూకోస్ వాటర్ , తాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓ ఆర్ ఎస్ , మందులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సామ్రాజ్యం, హెచ్ ఇ వో వీరాస్వామి, పినపాక హెల్త్ అసిస్టెంట్ వెంకట్, ఆశ కార్యకర్త, సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే పురోభివృద్ధికి “నామ “ కృషి

**నామ కృషితో ఆర్వోబీ, ఆర్యూబీ, రోడ్ అండర్ పాస్‌ల నిర్మాణం**

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైల్వే పురోభివృద్ధికి అహర్నిశలు చేసిన కృషి ఫలితంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్లు ఎంతో అభివృద్ధి సాధించామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పార్లమెంట్ లో మాట్లాడడంతో పాటు ప్రధాన మంత్రి ని, రైల్వే మంత్రులను, ఇతర కేంద్ర మంత్రులను కలిసి, మాట్లాడి, లేఖలు అందించిన ఫలితంగా పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ల అభివృద్ధి, కొత్త రైల్వే మార్గాలు, ఆర్వోబీ, ఆర్యూబీ, అండర్ పాస్ ల నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ నెల 26న ప్రధాని ప్రారంభించే ముత్యాలగూడెం, మీనవోలు అండర్ పాస్ , కొత్తగూడెం రోడ్ ఓవర్ బ్రిడ్జి, డోర్నకల్ పాపటపల్లి రోడ్ అండర్ పాస్, మధిర – మోటమర్రి, ఎర్రుపాలెం – తొండలగోపవరం రోడ్ అండర్ పాస్ ల కోసం లోక్ సభలో పలుమార్లు ప్రస్తావించి, రైల్వే మంత్రితో మాట్లాడి, మంజూరుకు కృషి చేయడం జరిగిందని నామ తెలిపారు. జిల్లాలో అమృత్ భారత్ పథకం కింద ఖమ్మం, మధిర, ఎర్రుపాలెం, కొత్తగూడెం , మణుగూరు తదితర రైల్వే స్టేషన్ల పురోభివృద్ధికి కృషి చేసి, నిధులు మంజూరు చేయించి, మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ఖమ్మం రైల్వే స్టేషన్ సర్వోతోముఖాభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు. భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్ కోసం నాడు పార్లమెంట్ లో మాట్లాడడం తో పాటు 125 లేఖలు రాయడం జరిగిందని నామ గుర్తు చేశారు.

# ఔదార్యం చాటుకున్న ఎంపీపీ

**రామాలయ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు వితరణ**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గోరీలపాడు తండాలోఇటీవల నూతనంగా నిర్మిస్తున్న రామాలయా నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన కూసుమంచి మండల ఎంపిపి బానోత్ శ్రీనివాస్ నాయక్ కుటుంబ సమేతంగా రూ ,5 లక్షల విరాళాన్ని వారు వితరణ చేశారు. ఇందుకు సంబంధించిన మొత్తం నగదును ఒకేసారి గ్రామ పెద్దల సమక్షంలో శనివారం ఆలయ నిర్మాణ కాంట్రాక్టర్ కువారు అట్టి పైకమును అందజేశారు . అనంతరం యం పీ పీ దంపతులు మాట్లాడుతూ , ఆ రామయ్య మందిర నిర్మాణ పనులు కొరకు మేము ఇట్టి విరాళాన్ని అందజేస్తున్నందు కు నాకు నా కుటుంబ సభ్యులు అందరికీ చాలా సంతోషంగా ఉందని వారు , వారి అభిప్రాయాన్ని మీడియాతో పంచుకున్నారు . గ్రామంలో యం పీ పీ దంపతులను వారి కుటుంబ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బానోతు సరస్వతి, బానోతు బాసు నాయక్,గుగులోత్ బాబు నాయక్,గ్రామ పెద్దలు ,బానోత్ నాగులు నాయక్,బానోత్ చందా నాయక్,బానోత్ శంకర్,తేజావత్ శ్రీను,రాగు నాయక్,తేజావత్ రామకోటి,చినబాబు,కిషన్ నాయక్, గ్రామ ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

# మాలలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలి

**రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలి**

**ఖమ్మం జిల్లా యూనిటీ ఆఫ్ మాల విస్తృతస్థాయి సమావేశం**



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 24 ఖమ్మం నగరం యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం ముస్తఫా నగర్ కొనకంచి సంజీవరావు నివాస ప్రాంగణంలో గులగట్టు ఎల్లయ్య అధ్యక్షతన (రిటైర్డ్ ఆర్డీవో ) యూనిటీ ఆఫ్ మాల విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బి,జి క్లెమెంట్ పాల్గొని మాట్లాడుతూ యూనిటీ ఆఫ్ మాల ఆవిర్భవించి అనతి కాలంలోనే ప్రజల పక్షాన పని చేసి మంచి పేరు తెచ్చుకోవడం సంతోషకరమని భవిష్యత్తు కాలములో కూడా రెట్టించిన ఉత్సాహంతో జిల్లా కమిటీ పనిచేయాలని సూచించారు. రిజిస్టరుడు సంఘంగా జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగినఏకైక సంఘంగా యూనిటీ ఆఫ్ మాల ఉండటం గొప్ప విషయమని ప్రశంసించడం జరిగింది. మాలల అభివృద్ధి ఐక్యత ఆత్మగౌరవం ప్రధాన లక్ష్యంగా అంబేద్కర్ ఆసియా సాధనలో రాజ్యాంగ రక్షణకై ప్రతి మాల పాటుపడాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాస్థాయిలో 111 మంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు అందులో 85 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏడుగురు 7గురు మహిళలు 19 మంది పురుషులతొ యూనిటీ ఆఫ్ మాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లాలోని 15 మండలాల నుండి ఈ సమావేశానికి హాజరైనారు. ఈ సంఘానికి వర్కింగ్ ప్రెసిడెంట్ గా జాగటి మధు అధ్యక్షులుగా కందుల ఉపేందర్, జిల్లాప్రధాన కార్యదర్శిగా గుమ్మడి కనకరాజు ట్రెజరీగా చింతల రవి లతో పాటు నలుగురు ఉపాధ్యక్షులు నలుగురు కార్యదర్శులు కార్యవర్గ సభ్యులను మొత్తం 26 మందితో ఎన్ని కోవడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులను మాలల ఐక్యత కోసం కృషి చేసినందుకు గాను సన్మానించడం జరిగింది ఈ సమావేశం మొత్తం కూడా స్టీరింగ్ కమిటీ సభ్యులు సుఖ భోగి కోటేశ్వరరావు, మేడికొండ శౌరి, మోటపోతుల బాబురావు, చిలక బత్తిని కనకయ్య పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది



# కుల వివక్షకు గురి చేస్తే కఠిన చర్యలు...

**– కెవిపిఎస్ డైరీని ఆవిష్కరించిన ఏసీపీ తిరుపతిరెడ్డి...**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్-2024) డైరీని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి శనివారం ఏసీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా కొన్ని ప్రాంతాలతో కులం పేరుతో దాడులు జరగడం హేయమైన చర్య అన్నారు.కుల వివక్షకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.కుల వివక్షతపై అలుపెరగని పోరాటాలు చేస్తున్న కెవిపిఎస్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కెవిపియస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు కుక్కల సైదులు,పాపిట్ల సత్యనారాయణ,మండల నాయకులు నూకల బాలరాజు, గుర్రం ఉపేందర్, వెలుతురు రామనాథం, నూకల నరసింహారావు, నాగేశ్వరరావు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వ వైఫల్యాలపై సిపిఎం పార్టీ నిరసన



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీ ప్రభుత్వం పై సిపిఎం మండలపార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బొంతు.రాంబాబు పాల్గొని మాట్లాడుతూ... కేంద్రప్రభుత్వం కార్పొరేషన్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని దీనికి దేశవ్యాప్తంగా నిరసన కోసం ఢిల్లీ రైతులు చేస్తున్న ఉద్యమాలను బలపర్చాలని,మద్దతు ధరల చట్టాన్నిసాధించాలని కోరుతూతున్న రైతులకు మద్దతు పలకాలని గత 4సమత్సరాలు క్రితం కేంద్రప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను రైతులు తిరుగుబాటు చేసి సాధించారని వినయాన్ని గుర్తుచేశారు.బౌష్యత్ లో ప్రభుత్వం తీసుకునే రైతు వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ హక్కుల సాధనకై రైతులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి.కృష్ణ,కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అన్నారపు. సత్యనారాయణ, మండల కార్యదర్శి చేరుకుమళ్ళ. కుటుంబరావు, రైతుసంఘం మండలకార్యదర్శి మాధవరెడ్డి, అన్నారపు.వెంకటేశ్వర్లు,కాటయ్య,చల్లా. నారాయణ,ఖాసీం,వీరభద్రం,అజయ్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 24) మండలంలో ఆర్థికఇబ్బందులతో యువకుడు పురుగుమందు త్రాగగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన ఘటన సింగరేణి మండలం గుంపెళ్ళగూడెంలో శనివారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం-గుంపెళ్ళగూడెంకు చెందిన లావుడ్యా రాంబాబు(28) అవివాహితుడు ట్రాక్టర్ డ్రైవర్గా పని చేస్తున్నాడు. అతనికి నల్గురు సోదరులు, ఒకరు వివాహం కావటంతో వేరుగా ఉంటుండగా మూడో వాడైనా రాంబాబు కుటుంబం పోషణ చూస్తున్నాడు. గతేడాది నుండి 3 ఎకరాలు కౌలుకు తీసుకోని వ్యవసాయం చేస్తున్నాడు. వారికి నివాస గృహం లేక పోవటంతో ఇంటి నిర్మాణం కూడా చేపట్టాడు. రెండోళ్లుగా వ్యవసాయం దెబ్బతిని పెట్టుబడులు రాక రూ. 3 లక్షల అప్పు అయింది. వ్యవసాయం కలిసిరాకా అప్పులు తీరక మనస్థాపం చెందిన రాంబాబు ఈనెల 14వ తేదిన ఇంట్లో పురుగు మందు త్రాగగా కుటుంబ సభ్యులు అతనిని ఖమ్మం అసుపత్రి కి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. దీనికి సంబంధించి మృతుని తండ్రి లావుడ్యా మంగ్యా ఇచ్చిన పిర్యాదుమేరకు కారేపల్లి ఎస్సై రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయ సంకల్ప యాత్ర ని వైరాలో విజయవంతం చేయండి : డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు



వైరాసూర్యమేజర్ న్యూస్: ఈ నెల ఇరవై ఆరో తారీకు వైరా కి వస్తున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర ని విజయవంతం చేయాలని వైరా అధ్యక్ష , కార్యదర్శులని కోరిన డాక్టర్ జీవీ. . ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవీ.మాట్లాడుతూ మూడసారి మోడీ సర్కారు రావడం కోసం మనమందరం కంకణ బద్ధులై పని చేయాలనీ ,వైరా లో విజయ సంకల్ప యాత్రకి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలి అని పిలుపునిచారు . ఈ యొక్క కార్యక్రమం లో వైరా టౌన్ బీజేపీ అధ్యక్షులు ఏలే భద్రయ్య , బిజెపి వైరా టౌన్ ప్రధాన కార్యదర్శి మనుబోలు వెంకట కృష్ణ , బీజేవైఎం వైరా టౌన్ అధ్యక్షులు వెంకట్ యాదవ్.ఓబీసీ మోర్చా వైరా టౌన్ అధ్యక్షులు ఒర్సు శ్రీనివాసరావు ,తదితరులు పాల్గొనడం జరిగింది..

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : రాబోయే వేసవికాలం,టెన్త్, ఇంటర్ ఎగ్జామ్స్ దృశ్య నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు గాను ముందస్తు 132/33 కెవి,ఖమ్మం ఇహెచ్ టి సబ్ స్టేషన్స్ మరమ్మతు నిమిత్తం ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎస్ఈ ఎ. సురేందర్ తెలిపారు.ఇదే సమయంలో 33కెవి ఫీడర్ లపై,సబ్ స్టేషన్ లలో మరమ్మతులు జరగనున్నట్లు చెప్పారు.ఖమ్మం నగరంలోని 15 సబ్ స్టేషన్ లలో మరియు వి.వెంకటాయపాలెం,పందిలపల్లి, నాగులవంచ,రఘునాథ పాలెం,ముచ్చర్ల,ఖమ్మం రూరల్ పరిధిలోని వినియోగదారులు అంతరాయనికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమ ఇసుక పై విచారణ అక్రమ దందాకు ఆఫీసర్ల అండ?



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- అక్రమ ఇసుక,మట్టి రవాణాకు కేంద్ర బిందువుగా తల్లాడ మారిందనే ఆరోపణలు ఉన్నాయి. శనివారం మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో సహకార సంఘ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న రైస్ మిల్లులో అక్రమంగా రవాణా చేసి నిల్వ ఉంచిన ఇసుక ఉందనే సమాచారంతో జిల్లా మైనింగ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి సుమారు 50 టన్నుల ఇసుకను గుర్తించారు. ఇసుకకు సంబంధించిన పత్రాలను చూపించవలసిందిగా రైస్ మిల్ నిర్మాణం చేజికించుకున్న గుత్తేదారు,కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డిని కోరగా ఆయన అందుబాటులో లేకపోవడంతో రెండు రోజుల్లో తమ శాఖ కార్యాలయంలో సంబంధిత పత్రాలను సమర్పించాలని ఆదేశించారు.ఈ దాడులలో మైనింగ్ శాఖ ఏ.జి. గంగాధర్, మండల గిర్దావర్ పాల్గొన్నారు.

### అర్ధరాత్రి అక్రమ రవాణా

మండల కేంద్రంలోని కుర్నవల్లి, కలకోడిమ,రంగాపురం వాగుల నుండే కాకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతం నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని,ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే ఎదురు దాడులు చేయటానికి కూడా వెనకాడటం లేదని మండల ప్రజలు అంటున్నారు.కొంతమంది అధికారులు అక్రమార్కుల నుంచి మామూలు తీసుకుంటూ ఈ దందాకు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.రెండు రోజుల క్రితమే అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక లారీలను పట్టుకున్న ఘటన మరువకముందే మరొక ఘటన జరగటం చూస్తుంటే మండలంలో ఇసుక,మట్టి అక్రమ దందా ఏ విధంగా నడుస్తుందో అర్థం చేసుకోవచ్చని మండల ప్రజలు అంటున్నారు.

# శెట్టిని పరామర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం సూర్య బ్యూరో : ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు.ఆయన కాలుకు గాయం కావడంతో ఆదివారం జాబిశెట్టి ఆస్పత్రిలో డాక్టర్ గౌతమ్ శస్త్రచికిత్స చేయడం జరిగింది.విషయం తెలియగానే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆస్పత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.మరింత మెరుగైన చికిత్స,వైద్య సహాయం అందించాలిందిగా డాక్టర్ గౌతమ్ ను మంత్రి కోరారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల వెంట కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, తాళ్లూరి హనుమంతరావు, సముద్రాల శ్రీనివాసరావు, నల్లమల వేణు ,ఎస్.శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, , తుపాకుల ఏడుకొండలు,కమర్తపు మురళీ తదితరులు ఉన్నారు.



# పాలడుగు గ్రామంలో బీజేపీ వేతిరేకంగ నిరసన



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ : ఢిల్లీలో జరుగుతున్న రైతు సంఘాల నిరవధిక సమ్మెకు పాల్గొన్న రైతులపై పోలీసులు ధమనకాండ కాల్పుల్లో చనిపోయిన రైతులకు సంఘీభావం తెలియజేస్తూ రైతులకు ఇచ్చిన చట్టాలను హామీలను ముఖ్యంగా గిట్టుబాటు ధర రైతులపై పెట్టిన కేసులు స్వామినాథన్ కమిషన్ ఇచ్చిన నివేదికను అమలు చేస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని అమలు చేయనందుకు ఈరోజు నిరసనగా పాలడుగు రైతు సంఘం అధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన సత్యనారాయణ సిఐటియు మండల కన్వీనర్ బాజోజు రమణ సిఐటియు కమిటీ సభ్యులు షేక్ మజీద్ నాయకత్వంలో మోడి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షేక్ మజీద్ బి వ్యవసాయ కార్మిక సంఘం షేక్ రేహానా యస్సపై ప్రేమ కూమార్ నాగరాజు షేక్ జెయనుద్దిన్ రైతులు ఇరుపార్శపు రవి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు



# న్యాయ వ్యవస్థపై సన్నగిల్లుతున్న విశ్వాసం






**కుప్పకూలుతున్న ప్రజాస్వామిక వ్యవస్థలు**

**ఆలస్యమవుతున్న తీర్పులు కొత్త న్యాయస్థానాల ఏర్పాటు**

**అవినీతి లేని సమాజం కోసం ప్రయత్నించండి.**

**న్యాయం పేదల పక్షాన నిలవాలి**

**ఐఏఎల్ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్**

**ఖమ్మం సూర్య ప్రతినిధి:** పాలక వర్గాల, రాజకీయ నేతల జోక్యంతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుందని రిటైర్డ్ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ చంద్రకుమార్ పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థ సమర్ధవంతంగా, నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని లేదంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరిస్తూ ఛండీఘడ్ కార్పోరేషన్ ఎన్నికల ఫలితాలు సుప్రీం తీర్పును ఉదహరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఉమ్మడి ఖమ్మంజిల్లా –తొమ్మిదవ మహాసభ శనివారం మేకల భాస్కరరావు ప్రాంగణం (డిపిఆర్సి) లో జరిగింది. పెమ్మసాని పట్టాభి, ఉదయ్ భాస్కర్ –అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి న్యాయస్థానాల్లో కేసులు పెండింగ్లో ఉండటం శ్రేయస్కారం కాదని త్వరితగతిన తీర్పులు రావడం ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించే వారికి మేలు జరుగుతుందన్నారు. దాదాపు 50 శాతం కేసులు అనవసరమైనవిగా ఉంటున్నాయని ఇది బాధాకరమన్నారు. ప్రభుత్వాలు –అనవసర వ్యాజ్యాలకు పోయి సమయం, ప్రజా ధనం వృథా చేస్తున్నాయన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగి రూ. 20 వేల –ఆర్థిక లావాదేవీలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే రూ. 10 లక్షలు ప్రభత్వం ఖర్చు పెడుతుందని కానీ ట్రిబ్యూనల్స్ తీర్పును –అంగీకరించడం లేదని ఇటువంటి ఉదహరణలు అనేకం ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా న్యాయ వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం సాగుతుందని న్యాయ వ్యవస్థకు సంబంధించిన అనేక చట్టాలను చర్చ లేకుండానే ఆమోదిస్తున్నారని న్యాయ మూర్తుల ఎంపికకు సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టం అటువంటిదేనని, న్యాయ ప్రమేయం లేకుండా ప్రధాని మంత్రి –వర్గ సభ్యుడు, విపక్ష నేతతో కూడిన న్యాయమూర్తులను ఎంపిక చేయడం సమాంజసం కాదన్నారు. దేశంలో పెరిగిన జనాభాకు –అనుగుణంగా న్యాయస్థానాలు, సిబ్బంది పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రకుమార్ సూచించారు. కేంద్ర బడ్జెట్లో న్యాయశాఖకు కేటాయింపులు రోజు రోజుకు తగ్గిపోతున్నాయని తెలిపారు. పదవీ విరమణ చేసిన వెంటనే రాజ్యసభ సభ్యులుగా, గవర్నర్లుగా నియమించబడటం ద్వారా తీర్పులలో అనుమానానికి తావిచ్చినట్లవుతుందన్నారు. న్యాయవాదులు బాధితుల పక్కన –నిలవాలన్న చంద్రకుమార్, నిజాయితీ, నిబద్ధత న్యాయవాద వృత్తికి ప్రధానమైనవన్నారు. సంపన్న వర్గాలు బ్యాంకులను లూటీ చేసి విదేశాలకు పారిపోతున్న పట్టించుకోని పాలకులు రైతు తీసుకున్న అప్పు చెల్లించకపోతే ఇల్లు, పొలం జప్తు చేస్తున్నారని ఇది –వేల కోట్ల అప్పు తీసుకున్న వారికి ఎందుకు వర్తింపజేయడం లేదని ప్రశ్నించారు. వేమన పద్యాన్ని ఉదహరించిన చంద్రకుమార్ –ఉన్నత స్థానాల్లో ఉన్న వారు కాసులకో, రాజకీయ ఒత్తిళ్లకో గురికావడం వల్లనే ఈ పరిస్థితి చోటు చేసుకుంటుందన్నారు. పాలక –వర్గాలు సక్రమంగా పనిచేయాలంటే ఎన్నికల్లో ప్రలోభాలను నిలువరించాలి. అందుకు నిజాయితీ గల ఎన్నికల కమిషన్ ఉండాలన్నారు. చట్టాల మార్పు సామాన్యులకే సానుకూలత ఇవ్వాలి కానీ మారుతున్న చట్టాలు గుదిబండలుగా –మారుతున్నాయన్నారు. రూ.14 లక్షల కోట్లు ఎగవేత దారులకు లేని చట్టం లక్ష అప్పు తీసుకున్న రైతుకు వర్తింపజేయడం ఎంత వరకు సమాంజనం అన్న ప్రశ్నకు ఊతం కావాలి. న్యాయవాద సంఘాలు, ముఖ్యంగా ఐఏఎల్ లాంటి సంస్థలు మరింత ాబాధ్యతాయుతంగా వ్యవహరించాలని చంద్రకుమార్ సూచించారు. జూనియర్ న్యాయవాదులు జాలి, దయ, కరుణ, పేదల పట్ల ఆపేక్ష, పట్టుదల, తపనతో పనిచేయాలని వాదనలు వినాలని, మనసుతో చదవాలని, సీనియర్లను, న్యాయమూర్తులను –గౌరవించాలన్నారు. కొత్తగూడెం డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్, న్యాయవాదులు, న్యాయ వ్యవస్థ వృత్తి సమస్యలపై –మాట్లాడారు. జూనియర్ న్యాయవాదులకు సూచనలు అందజేశారు. మహాసభకు ముందు ఐఏఎల్ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు పోట్ల మాధవరావు ఆవిష్కరించగా మేకల భాస్కర్ చిత్ర పటానికి బొమ్మగాని ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐఏఎల్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి శేషగిరి ఆహ్వానితులను వేదికపైకి ఆహ్వానించగా ఈ మహాసభలలో దుస్సా జనార్ధన్, శ్రీనివాస్, –మాధవరావు, అమర్చంద్, లతీఫ్, శివరామకృష్ణ, నవీన్, రామాంజనేయులు, కొల్లికొండ శరత్బాబు, రంజిత్ కుమార్, –వెంకటగుప్తా, కాటమనేని రమేష్, రమేష్ కుమార్ మక్కడ్, మలీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో రైతుకు రక్షణ కరువు



**ఐక్య ఉద్యమాలే రైతుకు రక్ష**

**రౌండ్ టేబుల్ సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్**

**ఖమ్మం సూర్య ప్రతినిధి:** అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో రైతుకు రక్షణ కరువైందని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు. రైతుకు దన్నుగా నిలవని ఏ ప్రభుత్వం మనజాలదని ప్రస్తుత పాలకులు సైతం ఆ విషయాన్ని గుర్తెరగాలని ఆయన సూచించారు. కిసాన్ సంయుక్త మోర్చా తెలంగాణ విద్యా వంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు, ఢిల్లీ ఆందోళన – ప్రభుత్వ తీరు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన –జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ భారత దేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఇందుకు కారణం కొంత మేర ప్రకృతి కారణమైతే 80 శాతం పాలక వర్గాల తీరే సంక్షోభానికి కారణమన్నారు. పారిశ్రామిక వర్గాల పైన ప్రత్యేకించి కార్పొరేట్ రంగాల పై ఉన్న ప్రేమ రైతాంగం పై పాలకులలకు లేకపోవడం శోచనీయమన్నారు. కార్పొరేట్ సేవలో పాలకులు తరిస్తున్నారని అప్పుల పాలైన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఆర్థిక నిబంధనలు అడ్డు వస్తాయి కానీ కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రద్దు చేసేందుకు మాత్రం ఎటువంటి నిబంధనలు అడ్డు రావని చంద్రకుమార్ తెలిపారు. రైతాంగంతో పాటు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేసే నూతన సాగు చట్టాలను రద్దు చేయాలని రైతాంగం చారిత్రాత్మక పోరాటం –నిర్వహిస్తుందని ఇందులో పాల్గొంటున్న రైతులు చారితార్ధులని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించనంత కాలం ఈ ఇబ్బందులు తప్పవని చెప్పిన చంద్రకుమార్ రైతుల పట్ల పాలకులు శత్రు పూరిత వైఖరిని –అవలంభిస్తున్నారని ఇది ఎప్పటికీ సమాంజసం కాదన్నారు. రైతాంగ హక్కులను పరిరక్షించాల్సిన పాలకులే భక్షిస్తే ఢిల్లీ తరహా పోరాటాలు రాక తప్పదన్నారు. ఇప్పటికైనా ఐక్య ఉద్యమాలే రైతుకు రక్ష అన్నారు. మున్ముందు పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు మరిన్ని పోరాటాలకు సిద్దం కావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ఢిల్లీ తరహా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు సంఘీభావంగా మార్చి 14న జరిగే ఆందోళనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.వంజాకు లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సంఘ్ నాయకులు నల్లమలవెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వివిధ రైతు సంఘాల నాయకులు మలీదు నాగేశ్వరరావు, అడపా రామకోటయ్య, ఇంద్రసేన, తెలంగాణ విద్యా వంతుల వేదిక అధ్యక్షులు రవీందర్. అంబేడ్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.